THE ANDHRA PATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథ శాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

బెంగాలు మున్నికకు
డిస్ట్రిబ్యూటర్లు: వాడుడు

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 279 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 11-1-1952 వెల 1 అణా, హోల్ 0-1-2.

ఆయుధాలనుపృద్ధిచేసుకుంటేనేదురాక్రమణనునివారించగలం

అమెరికా అధ్యక్షుని ఉద్ఘాటన

ఆగ్నేయాసియాకు సాంకేతిక సహాయాన్ని ఎక్కువ చేయాలని కాంగ్రెస్‌కు సూచన

వాషింగ్టన్, జనవరి 9. ఇండోచైనా, మలయా మొదలైన ఆసియాఖండపు దేశాలు కొన్నింటిమీద కమ్యూనిస్టులు దురాక్రమణకు దిగితే దిగవచ్చునన్న ఒక హెచ్చరికను అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు కాంగ్రెసుకు అందజేసిన రాజ్యస్థితి సందేశంలో చేశారు.

అమెరికా రాజకీయ రంగంలో అధ్యక్షుడైన వ్యక్తి ఈ విధంగా తాను అనుసరించ దలచుకొన్న అంతరంగిక అంతర్జాతీయ విధానాలను వెల్లడి చేసి, వాటిని ఆమోదించవలసిందని కాంగ్రెస్‌ను అర్థిస్తూ ఇట్టి సందేశాన్ని పంపడం అన్నది సంప్రదాయంగా వస్తున్నది. ప్రపంచంలో స్వతంత్ర రాజ్యాలవారు కమ్యూనిస్టు ఉపద్రవాన్ని ఎదుర్కొనేందుకు బలంగా బలపడడానికి అవసరమైన కార్యక్రమాన్ని ఒక దాన్ని ఆయన నేడు ఈ సందేశంలో బహిర్గతం చేశారు. ఆ కార్యక్రమం ఈ విధంగా వుంది. (1) పశ్చిమ ఐరోపాలోను ఆసియాలోను అమెరికాతో మైత్రి నెరపుతున్న దేశాలకు సైనికము ఆర్థికము అయిన సహాయం చేయడం (2) ఐక్య ఐరోపా ఉద్యమాన్ని బలపరచడం ఆ ఉద్యమానికి అండగా నిల్వడం (3) బదుసుదేశాలకు ఇతోధిక ధనసహాయం, సాంకేతిక సహాయం చేయడం (4) "వాయిస్ ఆఫ్ అమెరికా" కార్యక్రమాన్ని బలపరచడం (5) అమెరికా తాలూకు త్రివిధ సైనిక బలాన్ని సంపాదించడం సుళ్ళుగా సమతూకపు బలాభివృద్ధికి అధికప్రోత్సాహం ఇవ్వాలి. (6) సైనిక వస్తూత్పత్తి మూడింతలు అయ్యేటట్లు చూడటం. (7) పారిశ్రామికులలో వస్తు విక్రయాలను తగ్గించి ముడిపదార్థాలను రక్షణ అవసరాలను వినియోగపడేటట్లు చూడటం. (8) ధరలను, లాభాలను, వేతనాలను అదుపులో వుంచడానికి తగిన కానూనులను చేసి గట్టిగా అమలుజరపి, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం. (9) ఎక్కువ పన్నులు విధించి, పన్నులభారాల అందరిమీద ధర్మంగా పడేటట్లు చూడటం. (10) అల్పసంఖ్యాకులకు పౌరహక్కులు లభ్యమయ్యేటట్లు చూడడం, నీగ్రోలకుకూడా ఎక్కువ హక్కులను లభింపజేయాలి. (11) ధాన్యోత్పత్తి

(2 వ పేజీ చూడుడు)

వాషింగ్టన్ సంప్రతింపులు సమాప్తి

బ్రిటన్‌లోని యుద్ధస్థావరాల వినియోగంపై ట్రూమన్ హామీ

వాషింగ్టన్, జనవరి 9: బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ప్రపంచ సమస్యలపై అమెరికా అధ్యక్షుడు ట్రూమనుతో జరుపుతున్న సంభాషణలలో మొదటిదశ సమాప్తమైనది. బ్రిటిష్ ప్రధాని నేడిక్కడనుండి న్యూయార్కు మీదుగా కెనడాకు బయలుదేరుతున్నారు.

గతరాత్రి వైట్‌హౌస్‌లో చర్చిల్ ట్రూమను సమావేశమైనారు. ఆవుధియల సంభాషణల ఫలితాన్ని సంపూర్ణంగా వివరిస్తూ తరువాతి ఒక ప్రకటన చేయబడుతుందని గతరాత్రి సమావేశాన తర్వాత చెప్పడమైనది.

ఈ లోగా యూరపియన్ రక్షణ సమితి ప్రాధాన్యంపై ఆ యిరువురికి సంపూర్ణ అంగీకారం కుదిరినట్లు ఇక్కడి అధికారవర్గాలవారు చెబుతున్నారు. అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఏచిసన్‌తో సంభాషణలు కొనసాగించారు. బ్రిటిష్ విదేశాంగ మంత్రి [illegible] మాత్రం వాషింగ్టన్ [illegible] ఉండిపోతారు. లోగడ మధ్యప్రాచ్యము, దూరప్రాచ్యము, ఆగ్నేయాసియా [illegible] సమావేశములో [illegible] విషయాలు [illegible] ఈ [illegible] వాషింగ్టన్ సంభాషణలు [illegible] అధికారవిభజన [illegible] సంబంధించిన నిర్ణయాలు తెలుస్తున్నది. [illegible] అమెరికా యుద్ధ [illegible] బ్రిటిష్ సమ్మతిలేకుండా [illegible] బాంబులు వుపయోగించవని అధ్యక్షుడు ట్రూమన్ చర్చిల్‌కు హామీ ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

ఇస్రాయిలియా వద్ద బ్రిటిష్ సైన్యాలకు ఈజిప్షియులకు తీవ్రమైన పోరాటం

ఇస్రాయిలియా, జనవరి 9: ఇస్రాయిలియా నుండి సూయెజ్ ఎల్‌కబీర్‌కు పోయేమార్గంలో బ్రిటిష్ సైన్యాలకు, ఈజిప్షియన్ విమోచనదళాలకు ఈరోజున తీవ్రమైన యుద్ధం జరుగుతున్నది.

నేటిఉదయం ఆరహదారిపై పోతున్న బ్రిటిషు సైన్యాలకు చెందిన మోటార్ బండ్లపై బిడారుపై ఈజిప్షియన్లు ఆకస్మికంగా దాడిచేశారు. ఆదాడిలో ఇరువురు బ్రిటిషు సైనికులు నిహతులైనారు. మరొక సైనికుడు గాయపడ్డాడు. అనంతరం అక్కడి బ్రిటిషు సైనికుల సహాయానికి వచ్చిన బ్రిటిషు సైన్యదళాలు వారిని రక్షించి, సమీపంగానున్న ఈజిప్షియన్ గ్రామంపై దాడికి పథకములో అక్కడి మంచినీటి కాలువను దాటినవి. బ్రిటిషు సైనికులు అయిదుగురు ఈజిప్షియనులను పట్టుకొన్నారు. ఆ గ్రామాన్ని ముట్టడించారుకూడా. ఈ సంఘటన అబూకఫీర్‌కు కొలది మయిళ్ళ దూరంలో జరిగినది.

[illegible] పోరాటంలో చాలమంది బ్రిటిష్ సైనికులు గాయపడినట్లు తెలుస్తున్నదని జనరల్ ఎర్‌స్కైన్ కేంద్రకార్యాలయ ప్రతినిధి ఒకరు ప్రకటించారు. ఆ రహదారిని బ్రిటిష్ సైన్యాలు సంపూర్ణంగా మూసివేసినవి. సరిగా ఆ ప్రాంతంలో ఒక వారంరోజులుగా ఆకస్మిక దాడులు, తుపాకి కాల్పులు జరుగుతున్నవి. ఈజిప్షియులతో పోరాటానికి బ్రిటిషు ప్రభు ఇన్‌ఫెంట్రీ డివిజన్‌ను పంపడమైనది.

ఈజిప్షియన్ ఉద్యోగుల సమ్మె

సూయజ్ కాలువ పంథలో పని చేస్తున్న ఈజిప్షియన్ ఉద్యోగులు రోజుకు ఒకగంటసేపు లాంఛనప్రాయంగా సమ్మెచేయడం ప్రారంభించారు.

బోర్నియోలో 10 వేల భారత కుటుంబాలకు స్థిరనివాసము

న్యూఢిల్లీ, జనవరి 9: బోర్నియోలో 10 వేల భారతకుటుంబాలు స్థిరనివాసపు మేర్పరుచుకొనడానికి అనుమతించాల్సిందని బ్రిటిష్ ఉత్తర బోర్నియో ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని ప్రార్థించిందని తెలుస్తున్నది. ఇందువల్ల దాదాపు 50 వేల భారతీయులకు బోర్నియోలో స్థిరనివాసములు ఏర్పాటు చేసే అవకాశం వున్నది.

బోర్నియో ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఇలా తెలిపింది. బోర్నియోలో యితర బ్రిటిష్ పౌరులతో భారతీయులను సమంగా చూస్తాము. పర్యవసానము ధాన్యాలు పండించడానికి భూమి యిస్తాము. ప్రభుత్వోద్యోగులకు ఇతర ఉద్యోగాలకు భారతీయులు అర్హులై వుంటారు. దక్షిణాత్య తోటుంబాలను సంపీకే బాగా వుంటుంది. వారి ప్రయోజనాలన్నీ మేము భరిస్తాము.

పైపుణ్యములేని పనివారు భారతదేశమునుండి యితర దేశాలకు వెళ్ళడానికి కలవచట్టాలు అనుమతించవు. ఐనప్పటికి యితర దేశాలలో స్థిరనివాసపరచుకొనే ఉద్దేశంతో దేశాన్ని విడిచి వెళ్ళువారిని కానవాలు అడ్డవు.

[illegible] ఉత్తర బోర్నియో ప్రభుత్వ [illegible] ప్రభుత్వంవారు అంగీకరించినచో [illegible] తెలుస్తున్నది. కాని ప్రభుత్వంవారు కొన్ని మరతులు పెట్టుతారు. భూమి యాజమాన్యము సంపూర్ణంగా భారతీయులదే అయివుండాలని భారతప్రభుత్వం కోరుతుంది.

పార్లమెంటుకు మద్రాసునుంచి మరొక కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

శ్రీవిల్లిపుత్తూర్‌లో శ్రీకామరాజనాడార్ విజయం: వెంకటగిరినుంచి రాష్ట్ర అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

మద్రాసు, జనవరి 10: నేడు క్రొత్తగా 17 అసెంబ్లీ స్థానాలలో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అందులో 8 కాంగ్రెసు, 2 కమ్యూనిస్టు, 1 ప్రజాపార్టీ, 1 సోషలిస్టు, 1 తమిళనాడు శ్రమజీవుల పార్టీ, 1 కామన్‌వీల్ పార్టీ, 3 స్వతంత్రులకు లభ్యమైనాయి. ఇప్పటివరకూ ఫలితాలు ప్రకటితమైన 68 స్థానాలలోనూ కాంగ్రెసుకు మొత్తం 29, కాంగ్రెసేతర పక్షాలకు 30, స్వతంత్రులకు 9 స్థానాలు లభించినవి.

పార్లమెంటుకు కామరాజ్ ఎన్నిక

మధుర, జనవరి 10: కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడూ, తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు అయిన కె. కామరాజనాడారుగారు 26,994 ఓట్ల మెజారిటితో శ్రీవిల్లిపుత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో గెలుపొందారు.

ఓటర్లసంఖ్య 3,39,344 పోలైన ఓట్లు: 2,25,174,

కె. కామరాజనాడారు (కాం) 1,04,829 జి. డి. నాయుడు (స్వ) 77,835 జి. ఆర్ముగస్వామి నాడారు (స్వ) 41,450 రద్దయినవోట్లు 1,060.

నెల్లూరు జిల్లాలో మరొకాంగ్రెస్‌విజయం

వెంకటగిరి, జనవరి 10: ఈఅసెంబ్లీ సీటుకు కాంగ్రెసు అభ్యర్థి అయిన పాదిలేటి వెంకటస్వామి రెడ్డిగారు కృషికర్ లోక్‌పార్టీ అభ్యర్థి అయిన కటికినేని కళ్యాణరావుగారిపై 5 వేల మెజారిటీతో గెలిచారు. ప్రజాపార్టీ అభ్యర్థి, స్వతంత్ర అభ్యర్థులు డిపాజిట్లు పోగొట్టుకొన్నారు.

రాపూరు - కాంగ్రెసు

నెల్లూరు జిల్లాలోని రాపూరు అసెంబ్లీసీటు కాంగ్రెసు అభ్యర్థి దండమూడి దశరథరామయ్యనాయుడుగారు 2,317 ఓట్లమెజారిటితో ఎన్నికైనారు.

వోటర్లసంఖ్య:	68,149
పోలైనవోట్లు:	39,215

(2-వ పేజీ చూడుడు)

పాలస్తీనా సంప్రతింపులు ముగిసేవరకూ కొరియాసమస్య చర్చనిలుపుదల: రాజకీయసంఘతీర్మానం

పారిస్, జనవరి 9: కొరియా భవితవ్యంపై చర్చ అనిర్ణీతంగా కాని, లేక ప్రస్తుతం పాన్‌మున్‌జాన్‌లో జరుగుతున్న యుద్ధ విరమణ సంభాషణలు ముగిసేవరకు వాయిదా వేయడానికి ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం నేడు నిశ్చయించింది.

కొరియాపై ఇప్పుడు పారిస్‌లో చర్చించడం పాన్‌మున్‌జాన్ సంభాషణల సాఫల్యానికి ప్రతిబంధకంగా పరిణమించవచ్చునే అభిప్రాయాన్ని అధిక సంఖ్యాక దేశాలు బలపరిచినవి.

అంతర్జాతీయ తీవ్రత తొలగించే మార్గాలు అన్వేషించడానికి, కొరియా యుద్ధం అంతం చేయడానికి భద్రతా మండలివంటనే ఉన్నతస్థాయిలో సమావేశంజరపాలంటూ సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయినది. అయితే సోవియెట్ తీర్మానంలో ఈ బొద్దాతం అంగీకరించడానికి అనుకూలంగా 48 దేశాలు ఓటు చేసినవి. 13 దేశాలు తటస్థంగా ఉన్నవి. దానిని ఏదేశము ప్రతిఘటించలేదు.

ఆఉద్దాతంలో ఇలా ఉన్నది: "సమితి ప్రపంచిక రీత్యా అంతర్జాతీయ శాంతి భద్రతలు రక్షించే బాధ్యత భద్రతామండలిపై ఉన్నది. ఈబాధ్యతను అనుసరించి ప్రపంచంలో శాంతి నెలకొల్పి, పెంపొందించడానికి కృషి చేయడమే ఐక్యరాజ్యసమితి ప్రధాన కర్తవ్యం. ఇందుకుగాను సాధారణ సమావేశాలలో పాల్గొనే ప్రతినిధులు కాక సభ్యదేశాల విదేశాంగ మంత్రులు కాని, ప్రత్యేక ప్రతినిధులు కాని పాల్గొనే పద్ధతులపై తిరిగి భద్రతా మండలి సమావేశాలు జరుపవలసి ఉన్నది."

అట్టి సమావేశం వెంటనే జరపాలని కూడా రష్యా తీర్మానంలో ఉన్నది. ఆ వెంటనే ఆ సవరణాన్ని తీర్మానం నుండి తీసివేయాలంటూ ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా, బ్రాజిల్ దేశాలు ఒక సవరణ ప్రతిపాదించినవి. ఆ సవరణ తీర్మానానికి అనుకూలంగా 32 ఓటు ప్రతికూలంగా 6 ఓటు వచ్చినవి 18 దేశాలు తటస్థం వహించినవి.

పనుష్టి భద్రతా చర్యల సంఘాన్ని రద్దు చేయాలంటూ రష్యా చేసిన ప్రతిపాదనను కూడా రాజకీయ సంఘం నిరాకరించినది.

నేపాల్‌లోని భారతీయ సలహాదార్ల ఉపసంహరణ

ఢిల్లీ సంప్రతింపుల ఫలితం

న్యూఢిల్లీ, జనవరి 9: ఈ వారంలో భారత ప్రధాన మంత్రికి, నేపాలు ప్రధానమంత్రికి మధ్య జరిగిన మంతనాల ఫలితంగా, ఇంతకు పూర్వం రాజకీయ సలహాదారులుగా నేపాలుకు పంపబడిన భారతీయులు తిరిగి ఇచ్చటకు వచ్చివేయ గలరని తెలుస్తున్నది.

అసలు నేపాలును ఎదుర్కొంటున్న సమస్య ముఖ్యంగా రహదారుల సమస్య: పరిపాలనా యంత్రాంగం సమస్యాను. నేపాలులో పరిపాలన గోడ్లులేవు. ఏటిపై మైన ఉద్యోగి వ్యవస్థ లేదు. ఇప్పుడు టిబెట్టు కమ్యూనిస్టులపరం కావడంతో కొత్త సమస్యలు మరికొన్ని తలెత్తాయి. అందువల్ల ఢిల్లీ ఇప్పుడు ఈ ఇద్దరు ప్రధానుల మధ్య జరిగిన సమావేశములో అధికసంఖ్యలో పరిపాలనా సిబ్బందిని పురస్కరించుకొని నేపాలుకు ఎంతవరకు సహాయం చేయగలదు. అన్న విషయానికి సంబంధించినపై వున్నట్లు కాలం బడుతున్నది.

ఇట్టి సహాయం జరగాలంటే ఇండియా యాడబ్బు రూపేణానే గాకుండా సాంకేతిక నిపుణులను, సాంకేతిక శిక్షణనిచ్చి తోడుపడవలె. కాని నేపాలులో ఇండియా అంతర్విరుద్ధ ప్రచారం చాలా జరుగుతున్నది. ఇది సహాయం చేయడానికి కంటే అవరోధమై నిలుస్తున్నది.

పర్షియా నూనె తగాదా పరిష్కారానికి బ్రిటన్ కొత్త ప్రతిపాదనలు

దేశాంగ వ్యవహారాల్లో బ్రిటిష్ ఉద్యోగుల జోక్యంపై టెహరాన్ తీవ్ర అధిక్షేపణ

టెహరాన్, జనవరి 9: పర్షియా దేశాంగ వ్యవహారాలలో బ్రిటిష్ అధికారుల జోక్యంపట్ల పర్షియా తన తీవ్రమైన అధిక్షేపణను ఈరోజున బ్రిటన్‌కు తెలియపరిచినది. ఈ సందర్భంలో ఇక్కడి బ్రిటిష్ రాయబారికి పర్షియా ప్రభుత్వం అందచేసిన లేఖలో ఇలా ఉన్నది:- "పర్షియా లోని బ్రిటిష్ అధికారులు పర్షియా దేశాంగ వ్యవహారాలలో చేసుకుంటున్న జోక్యం ఇటీవల అధికమైనది."

పర్షియాతో ఏర్పడిన తగాదా పరిష్కరించుకునే ప్రయత్నంలో బ్రిటన్ పర్షియాకు మూడు కొత్త ప్రతిపాదనలు అందచేసినట్లు ఇక్కడి రాజకీయ వర్గాలవారు చెబుతున్నారు. వాటిలో జేనిసైనా పర్షియా అంగీకరిస్తే రాయబారాలు పునః ప్రారంభించడానికి బ్రిటన్ అంగీకారం తెలిపినదట.

ఆప్రతిపాదనలు ఇవి: (1) అబడాన్ రిఫైనరీని, నూనె విక్రయంవల్ల లభించే ఆదాయాన్ని తనఖా పెట్టి అంతర్జాతీయ బ్యాంకునుండి పర్షియా బుణం తీసుకొనడం, నూనె రిఫైనరీ, పరిశ్రమగారాలు స్వాధీన పరచుకున్నందుకు మరి 41 సంవత్సరాలపాటు అమలులో ఉండవలసిన నూనె హక్కులు రద్దు చేసినందుకు బ్రిటన్‌కు నష్టపరిహారం చెల్లించడము. ఈ మరతులను పర్షియా అంగీకరిస్తే బ్రిటన్ తన హక్కులను విడిచిపెట్టుకుంటుందట. (2) బ్రిటన్‌కు సాలుకు 2,50,00,000 టన్నుల నూనె బారెల్ ఒకటికి ఒక డాలర్ పదిసెంట్సు రేటుకు విక్రయించడానికి బ్రిటన్‌తో పర్షియా దీర్ఘకాల ఒడంబడికజరుపుకొనడము. ఇందుకుపర్షియా అంగీకరిస్తే, నష్టపరిహారం విడిచిపెట్టుకొనడానికి బ్రిటన్ సంసిద్ధంగా ఉన్నదట. (3) బ్రిటన్ పర్షియాలు కలసి నూనె ఉత్పత్తిచేసి, నూనె విక్రయం వల్ల లభించే లాభాన్ని పెరిసగంపంచుకొనడము. ఇందుకు అంగీకరించి నప్పటికి బ్రిటన్ నష్టపరిహారం కోరదట.

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రకటన

లండను, జనవరి 9: నూనెతగాదా పరిష్కారానికిగాను బ్రిటన్ కొత్త ప్రతిపాదనలు చేసినట్లు టెహరాన్ నుండి వచ్చిన వార్తను బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ కార్యాలయము ప్రతినిధి ఒకరు నేడిక్కడ ఖండించారు, లోగడ చేసిన ప్రతిపాదనలకు మినహాగా బ్రిటను ఎట్టి ప్రతిపాదనలు చేయలేదని ఆయన ప్రకటించారు.

ఖుజిస్తాన్‌లో ఎన్నికలు

టెహరాన్, జనవరి 9: ఖుజిస్తాన్ రాష్ట్రంలో యెన్నికలు జయప్రదంకుండా ఉండడానికి ఎన్నికల పర్యవేక్షణకు నియుక్తమైన ఉన్నతి అధికారమండలి ఈరోజున నిర్ణయించినది. ఆరాష్ట్రంలోనే నూనెగనులుఉన్నవి. అబడాన్ నూనె రిఫైనరీ ధ్వంసం చేయడానికి ఇటీవల కుట్రజరిగినట్లు అక్కడినుండి వచ్చిన పోలీసు రిపోర్టులవల్ల తెలుస్తున్నది.

మహాత్ముని రక్షించిన డాక్టరు మరణం

లండను, జనవరి 9: గాంధి మహాత్ముడు పూనా జైలులో ఉండగా ఆయనకు అప్పెండిసైటిస్ (పేగులలో కండె పెరుగుటవల్ల ఏర్పడిన అంతర వ్యాధికి) అప్పుడు పూనా జైలులు డాక్టరుగా ఉండిన లెఫ్టినెంటు కర్నలు ఎడ్వర్డు సిగిలు గోర్డను మాడ్డాకు గారు శస్త్ర చికిత్సచేసి రక్షించారు. అప్పుడు ఆ శస్త్ర చికిత్స మహాత్మునకు చేయక పోయినట్లయితే కొద్ది గంటలలోనే మహాత్మునకు ప్రాణాపాయం కలిగి ఉండేది. ఈ విషయమును డాక్టరు మాడ్డాకుగారు తెలిసికొన్నారు. జైలు నిబంధనల ప్రకారం జరుగవలసిన వ్యవహార లాంఛనాలకోసం మాడ్డాకుగారు లక్ష్యం చేయలేదు. జైలు నిబంధనలను కూడా అతిక్రమించి ఆయన వెంటనే మహాత్ముని వద్దకు తనంతట తానేవెళ్లి ఆయనను తన మోటారు కారులో ఎక్కించుకొని తన ఆస్పత్రికి తీసికొనివచ్చి వెంటనే ఆపరేషనుచేసి మహాత్ముని రక్షించెను.

మాడ్డాకుగారు భారత దేశములో మెడికలు సర్వీసులో పనిచేసి విరమించి ఇంగ్లండులో బర్మింగ్‌హాములోని కన్నింగు జేలు అనే ఊళ్ళో ఉంటున్నారు. వీరు 75 సం॥ వయస్సున ఆదివారం రాత్రి మరణించారు. వీరి భార్య జీవించి యున్నది. వీరు రెండు కొడుకులు.



గంటల పంచాంగం

ఖర సం॥ పుష్య శు॥ చతుర్దశి
1952 సం॥ జనవరి 11 శుక్రవారం
శు॥ చతుర్దశి ప 7-49 అర్ధ) సా 6-40
పర్వం లేదు.
శు॥ పూర్ణిమ జనవరి 12 శనివారం
శు॥పూర్ణిమ ప10-24పున రా9-48పర్వం
ప 8-11 ల 9-59 కు.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యెరుంపరించిన పనివరి.
యత్రియము తన మనంబుని కగు శా
స్త్రంబుకు నవిపేయుకునికి పరాయణము
పరమధర్మపథమం కెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ పుష్య శు॥ చతుర్దశి
శుక్రవారం

ట్రూమన్ సందేశం

"ప్రపంచాన్ని ఇప్పటికీ మరొక సంగ్రామ చ్ఛాయలు ఆవరించే వున్నవి. కమ్యూనిస్టు అధీనంలో లేని రాజ్యాలు తమ కార్యాచరణలో ఏ మాత్రం అశ్రద్ధ చూపినా, 1951 లో సాధించిన ప్రయోజనాలను ఈ ఏడాది కోల్పోవడం జరుగుతుంది." అని ప్రెసిడెంట్ ట్రూమన్ మొన్న అమెరికన్ శాసనసభల సంయుక్త సమావేశానికి ఇచ్చిన వార్షిక సందేశంలో హెచ్చరించారు. దీన్ని బట్టి గత మూడు, నాల్గు సంవత్సరాలనుంచీ ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఉద్రిక్త పరిస్థితులు 1952 లోనైనా తొలగిపోగలవని ఊహించడానికి అవకాశం లేకపోతున్నది

అమెరికా సంకల్పించిన బలమైన ఆయుధ బల నిర్మాణ కార్యక్రమం యథాప్రకారం కొనసాగవలసిందేనని, గత సంవత్సరం కొత్త సమూహాలు సిద్ధంగా వుంటుబడిన విమాన, టాంకు బలాల నిర్మాణం ఈ ఏడాది రెట్టింపు కావడం అన్న సరళపు నిరూ డా [illegible] ఆదేశంలో వున్న ఆయుధ బలాభివృద్ధి ద్వారా మాత్రమే శాంతి సాధ్యమనే లక్ష్యంతో వ్యవహరిస్తున్న అమెరికా విధానంలో మార్పేమీ లేదని స్పష్టపడుతున్నది

బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌తో రెండు రోజులపాటు వివిధ అంతర్జాతీయ సమస్యలపై సమగ్రంగా చర్చలు జరిపినప్పిమ్మటే ట్రూమన్ ఈ ప్రకటన చేసినందువల్ల అగ్రనాయకుల ఇద్దరి మనోగతభావాలలోనూ సంపూర్ణ సమన్వయం కుదిరిందనే అనుకోవచ్చు

ఐతే బ్రిటిష్ ప్రధాని చర్చిల్ వాషింగ్టన్‌కు ప్రయాణమై వెళ్ళేముందు, 1952 లో ప్రపంచ యుద్ధం వచ్చి తీరుతుందనే భయం తనకు లేదనీ, ఒకవేళ యుద్ధం సంభవిస్తే అది బ్రిటిష్ శక్తికి అతీతమైన పరిస్థితులవల్లనే సంభవిస్తుందనీ ప్రకటించడం జరిగింది. వాస్తవానికి ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు కూడా ఇట్టి ఆశాభావాన్నే బలపరుస్తున్నవి. కొరియా యుద్ధం ఉభయతంగా సాగుతున్న కారణం చేత 1951 ప్రారంభంలో ప్రపంచ ప్రజాస్వామ్య రాజ్యాలు, కమ్యూనిస్టులు ఒక్క కొరియాలోనే గాక, మరెక్కడ దెబ్బతీస్తారోనని ఆందోళన పడినవి. కాని, ఈ ఏడాది ప్రారంభంలో ఆనిధమైన భయాందోళనలకు అంతగా ఆస్కారం కనిపించదు. ప్రమాదభరితమైన సూత్ర సంఘటనలు పీర్పడి, తద్వారా ప్రబలమైన అంతరాయాలు ఏవీ వాటిల్లకపోతే, కొరియా యుద్ధ విరమణ చర్చలుకూడా చివరకు ఏదోవిధంగా ఫలించవచ్చునే ఆశాభావం సైతం ఇప్పుడు ద్యోతకమవుతున్నది.

అంతేగాక, ఉపగ్రహ రాజ్యాల శక్తి సంపదలను కూడా సమీకరించి ఆయుధ బలాన్ని ఎంతగా నిర్మిస్తున్నప్పటికీ, సోవియెట్ రష్యా మరొక యుద్ధాన్ని ఇప్పుడే అభిలషిస్తున్నదని కూడా చెప్పలేము సాధ్యమైనంతవరకు, తనకై తాను యుద్ధప్రమాదాన్ని తెచ్చిపెట్టకుండానే లక్ష్యాన్ని సాధించడం రష్యా విధానం.

అందుచేత ప్రస్తుత పరిస్థితులలో వస్తుతః ప్రమాదం లేకపోయినప్పటికీ, ఉభయపక్షాలు బ్రహ్మాండమైన ఎత్తున సాగించే ఆయుధ బల నిర్మాణంవల్లనే మానవకోటికి ముప్పు ఏర్పడే అవకాశం వున్నది.

అపూర్వమైన పద్ధతిలో ఉభయ పక్షాలు మారణాస్త్ర నిర్మాణం సాగించి సర్వసంసిద్ధమైవున్నప్పుడు, ఏ స్వల్ప సంఘటనైనా భయంకర పరిణామాలకు దారి తీయవచ్చు.

అగ్రరాజ్యాలు సాగిస్తున్న ఆయుధబల నిర్మాణం ఈ ఏడాది అత్యున్నత స్థాయిని అందుకోబోతున్నది. కాబట్టి, ఇట్టి దుస్సంఘటన లేవీ జరగకుండా చూడడంపైనే ఇకముందు ప్రపంచ శాంతి ఆధారపడి వుంటుంది. ఈదృష్ట్యా చూస్తే, 1952 అతిప్రధానమైనదేగాక, అతి క్లిష్టమైన సంవత్సరమని కూడా చెప్పాలి.

ఇట్టి విషమ సంఘటనలు జరగకుండా అగ్రనాయకులైన స్టాలిన్, చర్చిల్, ట్రూమన్‌లకు సమావేశం ఎంతైనా సహాయపడుతుంది. తనదేశ సరిహద్దులకు సమీపంలో ఎక్కడైనా మిగతా ఇద్దరు నాయకులనూ కలుసుకోడానికి స్టాలిన్ సిద్ధంగా వున్నట్లు కొన్ని వార్తలు తెలుపుతున్నవి. ఈ అవకాశాన్ని పోనివ్వకుండా ప్రెసిడెంట్ ట్రూమన్ కూడా ఇదేవిధమైన సౌహార్ద్ర సూచనను చేసినట్లయితే, ప్రపంచ ఉద్రిక్త పరిస్థితి కొంతవరకైనా ఉపశమించడానికి సహాయపడితీరుతుంది. ట్రూమన్ ఇందుకు ఎంతవరకు సుముఖంగా వున్నాడన్నదే ప్రశ్న.

'ప్రపంచ యుద్ధం అనివార్యం కాదు'

ట్రూమన్, చర్చిల్ సంయుక్త ప్రకటన

వాషింగ్టన్, జనవరి 10: ప్రపంచ యుద్ధం అనివార్యం కాదని విశ్వసిస్తున్నట్లు బ్రిటిషుప్రధాని చర్చిల్, అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ గతరాత్రి ప్రకటించారు.

తాము ఇంతవరకు వాషింగ్టన్‌లో జరిపిన సంభాషణలపై వారు సంయుక్తంగా చేసిన అధికారప్రకటనలో యిలా ఉన్నది:—

"ఈ విశ్వాసమే బ్రిటన్, అమెరికాలవిధానానికి ఆధారమైనది. ప్రపంచ శాంతిభద్రతలకు సముష్టిగా కృషి చేయడానికి యీ ఉభయ దేశాలు కృతనిశ్చయమై ఉన్నవి. ఆధునికమారణాస్త్రాలు ప్రయోగించి, మానవజాతిని హతమార్చవలసిన ఆవశ్యకత ఏర్పడదనే మా ఆశాభావం.

"బ్రిటన్, పర్షియాలమధ్య ఏర్పడినవివాదాన్ని పరిష్కరించేనిమిత్తం ప్రపంచబ్యాంకు ద్వారా ప్రయత్నించే విషయంపై బ్రిటన్, అమెరికాలకు సంపూర్ణాంగీకారం కుదిరింది. పైశ్యాలు, ఆయుధాల సాగ్యతాప్రమాణంపై దర్పించినప్పటికీ నిర్మాణాలు తీసుకొనడంయాత్రం జరుగలేదు. ఈజిప్టులో యేర్పడిన కల్లోలపరిస్థితిని 'నాల్గు రాజ్యాల కృషిద్వారా చక్కపరచి, అక్కడ సంఘర్షణలు జరుగకుండా చేయవచ్చునని మేము విశ్వసిస్తున్నాము."

ఆ నాలుగురాజ్యాలు ఏవో అధికారరీత్యా తెలుపబడిన ఆ వివరణలో నూచించబడలేదు. వైట్ హౌస్‌లో జరిగిన నాలుగుపక్షాల సమావేశాలలో ఇంకా ఎవరెవరు పాల్గొన్నదీ దానిలోనూచించడం జరిగినది.

ట్రూమన్ ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

అధికం అయ్యేటట్లు చూస్తూ, భూసారరక్షణ, జనపద విద్యుత్ కార్యక్రమం, నీటిపారుదల పథకాలు విరివిగా జరిగేటట్లు చూడడం. (12) కార్మికులకు గృహవసతి, మంచి పరిస్థితులు, కల్పించడం; ట్రాన్స్పోర్టేషన్ శాఖన్ని పటిష్టపరచడం. (13) జాతీయ భీమావిధానం.

పనిలో సమాంతరాల్లో పయనించిన రాజ్యాలు ప్రతిపాదించిన నిరాయుధీకరణ పథకాన్ని లైక్విడేట్ తిరస్కరించడం విషయమైన ప్రసక్తి తెచ్చి అమెరికా సైనిక బలాభివృద్ధి విధిగా జరిగి తీరాలసడానికి ట్రూమన్ ఇది ఒక కారణంగా చూపించారు. అన్ని విధాలుగాను పొరుగున్న నిరాయుధీకరణ పథకాన్ని రష్యా అమోదించేదాకా, అన్ని సమస్యలను పరిష్కారంలో పరిష్కరించుకోడానికి రష్యా అంగీకరించేదాకా, ఈ కార్యక్రమం అవిచ్ఛిన్నంగా కొనసాగి తీరవలసిందేనని ఆయన ఈ సందేశంలో స్పష్టం చేశారు.

కొరియాలో యుద్ధ విరమణ అంటూ మొదలు, కమ్యూనిస్టు దురాక్రమణ పూర్తిగా తుదముట్టేదాకా యుద్ధం సాగుతూనే వుంటుంది. అద్భుత మనసైన్యాలను సంరక్షించుకోవడం కొరియా రిపబ్లిక్ సంరక్షించడం ఇవిగూడా మన బాధ్యతలై వున్నాయి. ఈ బాధ్యతలను దృష్టిలో వుంచుకొని అమెరికా కొరియాలో సమితి ధర్మ [illegible] ఆవశ్యకతను గుర్తించి సమాధానం కోసం ప్రయత్నిస్తుందని ట్రూమన్ అన్నారు.

చర్చిలు, తనమధ్య జరిగిన సమాలోచనలనుగూర్చి అతిసంక్షేపంగా మాత్రమే ఈ సందేశంలో ట్రూమన్ ప్రసంగించారు. ఐరోపా, మధ్యప్రాచ్యం, దూరప్రాచ్యం, ఈ అన్ని ప్రాంతాల నీతిగతులను గూర్చి మేముచర్చించాం. అన్ని స్వతంత్ర రాజ్యాల సహకారంతోను, శాంత్యభ్యుదయాలను ప్రపంచంలో సాధించడమే మాఆశయం అని ట్రూమన్ అన్నారు.

తాము ప్రారంభించిన చతుర్థసూత్రి ప్రణాళికను అనుసరించి బడుగుదేశాలకు జరుగుతున్న సహాయాన్ని గూర్చి కూడా ఆయన ఇందులో కొంతగా ఊటంకించారు. ముఖ్యంగా ఇండియాకు జరిగిన సహాయాన్ని గూర్చిన ప్రసక్తి తెచ్చి, ఇందులకు అచ్చటధాన్యోత్పత్తి అధికం అయిందన్నారు.

ఈ దేశాలకు ఈసంవత్సరం, వచ్చే సంవత్సరంలోనూ గూడా ఇతోధికంగా సాంకేతిక సహాయం జరగవలసి వుంది. అట్టి సహాయాన్ని సమకూర్చడం మనధర్మం అని ట్రూమన్ ఈసందేశంలో విశదంచేశారు.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

(1 వ పేజీ తరువాయి)

దశరథ రామయ్య నాయుడు(కాం) 10,805
గంగారామణయ్య (కమ్యూ) 8,368
జాల్లు పెంచు నరసింహులు చెట్టి(స్వ) 7,8[illegible]
ఎం. పట్టాభి రామిరెడ్డి(సో) 4,739
నున్నా ఖంకటరమణయ్య (స్వ) 3,139
ఎం. బి. డి.కృష్ణప్రసాద్ (స్వ) 2,500
డి. సుందరరామనాయుడు (స్వ) 1,452
కె. లక్ష్మీనారాయణయ్య (స్వ) 851
పోలీసుస్టు అభ్యర్థి. చివరి నలుగురు స్వతంత్ర అభ్యర్థులున్నూ డిపాజిట్లు పోగొట్టుకొన్నారు.

దర్శి:— కమ్యూనిస్టు

నెల్లూరుజిల్లా దర్శి అసెంబ్లీ సీటుకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి సానికొమ్ము కాసిరెడ్డిగారు ఎన్నికైనారు.

సానికొమ్ము కాసిరెడ్డి (కమ్యూ) 18,703
కాపిపాటి మహానంద చౌదరి (కె. యం. పి.) 7,357
సానికొమ్ము కోటిరెడ్డి (కాం) 6,139

నర్సారావుపేట కె. ఎం. పి

అసెంబ్లీకి నర్సారావుపేట నియోజక వర్గంనుంచి ప్రజాపార్టీ అభ్యర్థి వల్లపాటి వెంకటరామయ్య చౌదరి గారు ఎన్నికైనారు.

వల్లపాటి వెంకటరామయ్య [కె. యం. పి.] 29,486
కాసు వెంకట్రెడ్డి [కాం] 24,911

వినుకొండ—కమ్యూనిస్టు

గుంటూరు జిల్లాలోని వినుకొండ అసెంబ్లీ సీటు కమ్యూనిస్టు అభ్యర్థి బి. వెంకటశివయ్యగారికి పోయింది.

ఓటర్ల సంఖ్య: 65,241 పోలైనఓట్లు 47,559.

వెంకటశివయ్య (కమ్యూ) 15,354
పి. నాగయ్యచౌదరి(స్వ.) 4,997
జి. అనంతరామకోటయ్య (కాం) 4,332
బి. వెంకటరెడ్డి (కృ. లో.) 3,659
పి. ఆదినారాయణ (కె. ఎ. పి.)1946
డి. హనుమంతరావు (స్వ.) 1,791.
ఓడిపోయిన రీ గురు అభ్యర్థులూ డిపాజిట్లు పోగొట్టుకున్నారు.

బెల్లంకొండ — స్వతంత్రుడు

బెల్లంకొండఅసెంబ్లీసీటు,స్వతంత్ర అభ్యర్థిఅయిన ఎం. బాపయ్యచౌదరి గారికి పోయింది.

ఓటర్ల సంఖ్య: 70,512 పోలైనఓట్లు 47,559.

బాపయ్యచౌదరి (స్వ.) 20,625
బి. ఆదినారాయణరావు (కాం)12505
బండారు పందమం (కృ. లో.) 9,304
వి. సత్యనారాయణరెడ్డి (స్వ.) 5125.
చివరి అభ్యర్థి డిపాజిట్ పోయింది.

సిరిగువ్వ - కాంగ్రెసు

బళ్ళారి జిల్లాలోని సిరిగువ్వ అసెంబ్లీసీటు కాంగ్రెసు అభ్యర్థి సాలె పరమేశ్వరప్పగారికి 2,428 ఓట్ల మెజారిటీ లభ్యమైంది.

వోటర్ల సంఖ్య: 64.996 పోలైన ఓట్లు: 35,892

సాలె పరమేశ్వరప్ప (కాం) 17,798
బి. రంగన్న గౌడ (స్వ) 14,370
హనుమంతిగౌడ (స్వ) 8,224
హనుమంతిగౌడ గారి డిపాజిట్ పోయింది.

కొయంబత్తూరు - కాంగ్రెసు

కాంగ్రెసు అభ్యర్థి పి. సుబ్రహ్మణ్యన్ గారు 5,052 ఓట్ల మెజారిటితో గెలిచారు.

ఓటర్ల సంఖ్య: 76,150 పోలైన ఓట్లు: 49,266.

పి. సుబ్రహ్మణ్యన్ [కాం] 21406
పి.పి. కందస్వామి[ప్రజా. లె.ప్ర.]16354
కె. వెంకటస్వామి నాయుడు [స్వ] 8326
కనకసభాపతి [సో] 1465
పి. ఎ.నటేషన్ [స్వ] 1169
ఎస్. నరసింహాన్ [స్వ] 538
రద్దయిన ఓట్లు 15.
చివరి యిద్దరు అభ్యర్థులూ డిపాజిట్లు పోగొట్టుకొన్నారు.

మేలూరు జనరల్ కాంగ్రెసు

మధురై జిల్లాలోని మేలూరు అసెంబ్లీ జనరల్ సీటుకు కాంగ్రెసు అభ్యర్థి ఎస్. చిన్నకరుప్పతేవరు గారు గెలుపొందారు.

ఓటర్ల సంఖ్య 160580 పోలైనఓట్లు 156741,

ఎస్. చిన్నకరుప్పతేవరు [కాం] 40032
పాన్నుస్వామి [సో] 10367
సేతురామకృష్ణ అయ్యరు [స్వ] 3908.

మేలూరు- రిజర్వుడు- కాంగ్రెసు

మేలూరు రిజర్వుడు స్థానంలో కూడా కాంగ్రెసు అభ్యర్థి పి. శివప్రకాశంగారు గెలుపొందారు.

పి. శివప్రకాశం [కాం] 31277
కె. వీరన్న వడువారు [కమ్యూ] 14930
ఎస్. శెల్లత్తాయి అమ్మాళ్ [సో]174156
ఆర్. వి. సమదేవన్ [స్వ. షె. కా.] 4898
చిన్న పెరియాంబిలై [,, ,,] 4736.
అయినప్, సేతురామకృష్ణఅయ్యర్ ఆర్. వి. సమదేవన్ చిన్న పెరియాంబిలై గార్లు డిపాజిట్లు పోయాయి.

తొండమత్తూరు కాంగ్రెసు

కోయంబత్తూరు జిల్లాలోని తొండమత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి వి. సి. పళనిస్వామి గౌండర్ గారు గెలుపొందారు.

ఓటర్లు : 69,328 పోలైన ఓట్లు : 44,564.

పళని స్వామిగౌండర్ (కాం) 22,814
టి. ఎం. పెరుమాళు (సో) 10,894
అమ్మాపై గౌండర్ (కె. ఎం పి.) 6895
సి. కె. పళనియప్ప గౌండర్ (స్వ.) 3,691
చివరి అభ్యర్థి లిద్దరు డిపాజిట్లు పోగొట్టుకొన్నారు.

ఉడిపి—కాంగ్రెసు

దక్షిణ కనరాలోని ఉడిపి నియోజకవర్గంలో కాంగ్రెసుకు [illegible] అనంతపాయిగారు గెలుపొందారు.

ఓటర్ల సంఖ్య: 72,683 పోలైన ఓట్లు: 49,984.

అనంతపాయి (కాం) 25,369
కె. రావురావు (కె. ఎం. పి.) 16,865
ఎన్. విఠల్ దాస్ (స్వ.) 7,810.
విఠల్ దాస్ గారి డిపాజిట్ పోయింది.

జింజి తమిళనాడు శ్రమజీవుల పార్టీ

దక్షిణ ఆర్కాటుజిల్లాలోని జింజి అసెంబ్లీసీటు తమిళనాడు శ్రమజీవుల పార్టీ అభ్యర్థి అరంగనాథన్ గారికి పోయింది.

ఓటర్లసంఖ్య : 63,849 పోలైనఓట్లు: 36,342.

అరంగనాథన్ (శ్ర. జీ.) 16,918
కాశీ రామకృష్ణస్వామిపిళ్ళై (కాం) 14,837
ఆర్. ఎస్. పెరియన్నగౌండర్ (స్వ) 2,818
వారాయణ స్వామి నాయుడు (కమ్యూ) 1,769.
చివరి అభ్యర్థు లిద్దరి డిపాజిట్లూ పోయాయి.

ఆరణి—కామన్‌వీల్

ఉత్తర ఆర్కాటుజిల్లాలోని ఆరణి అసెంబ్లీసీటు కామన్‌వీల్ పార్టీ అభ్యర్థి అయిన వి. కె. కన్నన్ గారికి పోయింది.

ఓటర్లసంఖ్య 59,090 పోలైనఓట్లు 36,877.

వి. కె. కన్నన్ (కామన్‌వీల్) 16,716
డబ్లియు. ఎస్. శ్రీనివాసరావు (కాం) 10,329
ఎస్. ఎ. మీనాక్షీ సుందర మొదలియార్ (స్వ) 6,559
టి. కె. పుణ్యమం (కమ్యూ) 2,248.
కమ్యూనిస్టు అభ్యర్థి డిపాజిట్టు పోయింది.

కృష్ణగిరి—స్వతంత్రుడు

సేలంజిల్లాలోని కృష్ణగిరి అసెంబ్లీ సీటు స్వతంత్ర అభ్యర్థి జి. కృష్ణమూర్తి గౌండర్ గారికి పోయింది.

ఓటర్లసంఖ్య : 72,197 పోలైన ఓట్లు : 35,475.

కృష్ణమూర్తిగౌండర్ (స్వ) 14,639
నాగరాజ మొనిగల్ (కాం) 12,820
ఎస్. అన్నాజీ (కమ్యూ) 8,016.

మన్నార్ ఫ్రంట్—స్వతంత్రుడు

దక్షిణ మలబారు జిల్లాలోని మన్నార్ ఫ్రంట్ అసెంబ్లీ సీటు కు స్వతంత్ర అభ్యర్థి గోపాలన్ నున్నిగారు ఎన్నికైనారు.

కె. సి. గోపాలన్ నున్ని (స్వ) 17,726
అహమ్మద్ కూరికొట్టి (స్వ) 9,512
గోపాలకృష్ణన్ నాయర్ (కాం) 8,995
ఈశ్వరవారియర్ (స్వ) 6,810

తీర్థల (మలబారు)-సోషలిస్టు

మలబారు జిల్లాలోని తీర్థల అసెంబ్లీ సీటుకు సోషలిస్టు అభ్యర్థి డా॥ కె. బి. మీనన్ గారు ఎన్నికైనారు.

డా॥ కె. బి. మీనన్ (సో) 14,280
పి. కె. మొయిద్దీన్ కుట్టి(కాం)11,258
కె. పి. మాధవమీనన్ (కమ్యూ) 6,661
పి. బి. అంగాడి పరంబిల్ (ముస్లిం లీగు) 6,489

తిరూరు- ముస్లిం లీగు

మలబారు జిల్లాలోని తిరూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కె. పుట్టా సాహెబ్ (ముస్లింలీగు) గారు గెలిచారు.

ఉపిసాహెబ్ (ముస్లింలీగు) 17,085
అహమ్మద్ కుట్టి (కాంగ్రెసు) 14,178
బాపూదరన్ (కమ్యూనిస్టు) 6,488
రామన్‌మీనన్ (సోషలిస్టు) 2,547

రామనాథపురం—కాంగ్రెసు

రామనాథపురం అసెంబ్లీ సీటుకు కాంగ్రెసు అభ్యర్థి పణ్ణుగర రాజేశ్వర సేతుపతి(రామనాడ్ రాజా) గారు ఎన్నికైనారు. నలుగురు అభ్యర్థుల పోటీలో వీరికి 15 వేల ఓట్ల మెజారిటీ లభించింది.

ప్రత్తిపాడులో ఓట్ల లెక్కింపు రేపు ప్రారంభం

గుంటూరు, జనవరి 10: గుంటూరు ఎసెంబ్లీ నియోజకవర్గం ఓట్లలెక్కింపు యీ ఉదయం ప్రారంభమైంది. ప్రత్తిపాడు ఎసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు రేపు ప్రారంభమౌతుంది.

విశాఖపట్టణం అసెంబ్లీ ఓట్ల లెక్కింపు వాయిదా

విశాఖ పట్టణం : జనవరి 10: విశాఖపట్టణం అసెంబ్లీ నియోజక వర్గంలోని ఎన్నికోద్యోగులు రిటర్నింగు ఆఫీసరు మొహిద్దీన్ ఖాన్ గారి దృష్టికి కొన్ని లోపాలను తెచ్చినందువల్ల నేడు ఆరంభం కావలసిన విశాఖపట్టణం నియోజకవర్గపు ఓట్ల లెక్కింపు, ప్రభుత్వ పుత్రులు అందేపర్యంతం వాయిదా వేశారు.

అభ్యర్థులు కూడా కొన్ని పిర్యాదులు దాఖలు చేస్తున్నారు. విశాఖపట్టణం పార్లమెంటు ఓట్ల లెక్కింపు కూడా అసెంబ్లీ ఓట్ల లెక్కింపుపై ఆధారపడివుంటుంది. (స్వ. వి)

నెల్లూరు పార్లమెంటు ఓట్ల లెక్కింపు

నెల్లూరు, జనవరి 10: నెల్లూరు పార్లమెంటు, అసెంబ్లీ. కందుకూరు అసెంబ్లీ ఓట్ల లెక్కింపు రేపు ఆరంభం కానున్నట్లు తెలుస్తున్నది.

కర్నూలు నియోజక వర్గంలో అధికేపణ పిటిషన్

ఆదోని, జనవరి 8: రేపేదీవాడు కర్నూలు నియోజకవర్గమునకు జరిగిన ఎన్నికలు క్రమవిరుద్ధంగా జరిగినవని అభ్యర్థి శ్రీ ఎస్. వెంబుగారు ప్రధాన ఎన్నికల కమీషనరుగారికి, ఢిల్లీ, రాష్ట్రపతి ఎన్నికోద్యోగి మదరాసు, కర్నూలు నియోజకవర్గం రిటర్నింగు ఆఫీసరు బళ్లారి, వీరలకు తన ఆక్షేపణలు తెలుపుచు తిరిగి ఎన్నికలు చేయవలసిందిగా తంతులద్వారా తెలుపుకొన్నారు.

దుగ్గిరాల నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థి విరమణ

దుగ్గిరాల నియోజకవర్గం నుంచి రాష్ట్రీ శాసనసభకు పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పేరకపూడియేసు రత్నంగారు, కమ్యూనిస్టు అభ్యర్థిగా బలపరచే నిమిత్తం పోటీ నుండి విరమించుకొన్నట్లు తెలుపుతున్నారు.

హైద్రాబాద్‌లో సోషలిస్టుపార్టీ ఎన్నికల ప్రచారానికి ఆటంకం

సాయుధ కమ్యూనిస్టులు రామపల్లి సభను విచ్ఛిన్నం చేశారని మహదేవ్‌సింగ్ ప్రకటన

హైదరాబాదు, జనవరి 9: పెద్దపల్లి నియోజక వర్గంలోని రామపల్లిలో మొన్న 7-వ తేదీనాడు తన పోర్టీసభ ఒకటి జరుగుతుండగా ముగ్గురు సాయుధ కమ్యూనిస్టులు వచ్చి, దాదాపుగా మాచేసి, సభను విచ్ఛిన్నం చేసినట్లు పంస్థాన సోషలిస్టు నాయకుడు బి. యస్. మహదేవసింగుగారు ఇవాళ పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

వచ్చిన కమ్యూనిస్టులు హుటాహుటిని చేదిక మీదికి వచ్చి, బలవంతాన మైక్రోఫోన్ లాగుకొని, "ఒట్టు దగ్గర పెట్టుకొని, మర్యాదగా డెమోక్రటిక్ ఫ్రంటు అభ్యర్థులకు వోటు చేస్తిరా పరేషరు; లేకుంటేనా, చాలా ప్రమాదాలను మీరు ఎదుర్కొనవలసి ఉంటాయి." అని సభ్యులకు గట్టి హెచ్చరిక చేసి, సభను చెదరగొట్టి తిర్వాతి పోలీ పోయినట్లు ఆయన అన్నారు.

హైద్రాబాద్ వోటర్లపై కమ్యూనిస్టుల జబర్దస్తీ

పెద్ద మునగాల కాంగ్రెసు అభ్యర్థి ఫిర్యాదు

హైదరాబాదు, జనవరి 9: తన నియోజక వర్గంలోని వోటర్లనూ, తన పోలింగు ఏజెంట్లనూ సాయుధ కమ్యూనిస్టులుమాటలకొడుతున్నారనీ, కాబట్టి తాను రేపు జరుగనున్న పోలింగులో పాల్గొనవలేకపోవడం లేదనీ పెద్ద మునగాల నియోజక వర్గానికి కాంగ్రెసు అభ్యర్థియైన యం. నారాయణ రెడ్డిగారు తన నియోజక వర్గానికి చెందిన రిటర్నింగు ఆఫీసరుకు నేటిదినం తెలియ జేశారు.

రెడ్డిగారితో పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ అభ్యర్థి ఎ. వెంకటనారాయణ గారొక్కరే పోటీ చేస్తున్నారు.

వారికాలు ఆయుధాలూ ధరించిన కమ్యూనిస్టులు ఈ విధంగా వోటర్లనూ పోలింగు ఏజెంట్లనూ జడిపిస్తున్న ఈ పరిస్థితుల్లో ఎన్నికల స్వేచ్ఛ గానూ, సక్రమంగానూ జరగడం కష్టం కాబట్టి మరికొన్ని దినాలవరకూ ఈ ఎన్నికలను వాయిదా వేయవలసిందని ప్రార్థిస్తూ కాంగ్రెసు అభ్యర్థి యీ ఉదయం రిటర్నింగు ఆఫీసరుకు ఒక అర్జీ పంపుకొన్నారు "కాంగ్రెసు అభ్యర్థికై పని చేసేటట్టయితే మీపని పట్టిస్తాం మాచేస్తాం"దన కమ్యూనిస్టులు పోలింగుఏజెంట్లను హడలగొడు తున్నారని ఆయన అందులో పేర్కొన్నారు. కాని యింతటుకు రిటర్నింగు ఆఫీసరుపద్ద నుంచి సమాధానమేమీ రానందువల్ల, రేపటి పోలింగులో తన కార్యకర్తలు గాని, పోలింగు ఏజెంట్లు గాని బూతులకు రారనీ, కాబట్టి తాను ఎన్నికలో పాల్గొనటానికి వీలుండదనీ ఆయన తిరిగి రిటర్నింగు ఆఫీసరుకు తెలియ జేశారు.

నెహ్రూకు అజయ ఘోష్ విన్నపం

హైదరాబాదు, జనవరి 9: హైదరాబాదు ఎన్నికలు కచ్చితంగా స్వేచ్ఛగానూ, సక్రమంగానూ జరిగేటట్లు చూడవలసిందిగా హైదరాబాదు ప్రభుత్వానికి గట్టిఆదేశ మొకటి ఇమ్మని కమ్యూనిస్టు నాయకుడు అజయఘోష్ గారు ఇవాళ ప్రధాని నెహ్రూకు ఒక తంతి యిచ్చారు.

కాంగ్రెసు అభ్యర్థికి కత్తిగాయాలు

కల్లికోట, జనవరి 10: నల్లగొండ జిల్లాలో క్వియండీ నియోజక వర్గంలో రాష్ట్రీ అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థిగా నిలువబడిన ఇ. వాసుదేవ నాయుగారు క్వియండీలో గత రాత్రి జరిగిన బహిరంగసభకు హాజరైయుండగా వారిపై దౌర్జన్యముజరిగెను. వారికి చేతిమీదను నొసటిమీదను కత్తితో గాయములయ్యెను. చికిత్సకై కల్లికోట ఆస్పత్రికి తీసికొనిరాబడిరి.

కడపజిల్లాలో క్షామనివారణకై రోడ్డు పనులు

పంచవర్ష ప్రణాళికలో మరికొన్ని పనులను చేర్చటానికి జిల్లాబోర్డు నిర్ణయం

కడప, జనవరి 9: క్షామపీడితులైన యీజిల్లాలోని ప్రజలకు జీవనోపాధులు కల్పించే ఉద్దేశ్యంతో ఆర్. వెంకటసుబ్బారెడ్డి (పుష్పాధ్యక్షుడు) గారి అధ్యక్షతను యిటీవల సమావేశమైన జిల్లాబోర్డు ప్రముఖులు దిగువ పేర్కొన్న రోడ్లు నిర్మాణానికిగాను రు.61,500/- ల అందవాను ఆమోదించారు. ముద్దనూరు, చిలకంపల్లి, జేబపట్ల, ఆరవేడు, బండెలపల్లి బ్రాంచిరోడ్లు; అమగంపల్లి పవిశెట్టిపల్లిరోడ్డు.కడప-పోరుమామిళ్ల, మల్లల-లావనూరురోడ్డు పనుల అంచనాలను జిల్లాబోర్డు అధ్యక్షుడు ఆమోదింపన దానిని బోర్డుసభ్యులు కూడా ఆమోదించారు.

ప్లానింగ్ కమిషన్‌వారి మొదటి పంచవర్ష ప్రణాళికలో దిగువపనులను చేర్చటానికికూడా బోర్డువారు ఆమోదించారు. నందలూరువద్ద చెయ్యేరుపై మట్టితో కట్టను వేయటం : కడప-బల్లిరోడ్డులోని మట్టికట్టను మళ్ళీ కట్టించటం: రాజంపేట తాలూకాలో పంతెవలు వేయించటం. పెద్ద పసుపుల నుంచి చాగలమర్రికి,చాగలమర్రినుంచి ప్రొద్దుటూరుకు రోడ్లు వేయటం; యర్రగుంట్ల-వైయంపల్లి గ్రామాలను పులివెందల-వుయటూరు కరువురోడ్డుతో కలుపుతూ ఒక బ్రాంచిరోడ్డు వేయటం - నల్లలింగాయ పల్లెనుంచి పండిలిపల్లెకు బ్రాంచిరోడ్డు; నవాబుపేటనుంచి కల్లుట్లకు రోడ్డు వేయటం. (స్వ.వి.)

హైద్రాబాద్‌లో కాంగ్రెసుకు మరి అయిదు స్థానాలు లభ్యం

ఆరోగ్యశాఖామంత్రి పూల్చంద్ గాంధీ ఎన్నిక

హైదరాబాదు, జనవరి 10: హైదరాబాదు శాసనసభకు ఒకటోగా నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి పూల్చంద్ గాంధీ గారు (ప్రజారోగ్య శాఖామంత్రి) ఎన్నికైనారు.

ఈ నియోజకవర్గంలోని మొత్తం కో. 57,124. పోలైనవోట్లు 38,550.

పూల్చంద్ గాంధీ (కాం) 18,282
కాంధోగిర్ (పి. డబ్ల్యు) 10,223
బాబాసాహెబ్ (స్వ) 5,043.

భల్కీలోనూ కాంగ్రెసు విజయం

భల్కీ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి కె. మురళీధరరావు గారు శాసనసభకు ఎన్నికైనారు. ఆయనతో పోటీచేసిన ఫ్రంటు అభ్యర్థికి ధరావతుకూడా పోయింది. ఈ నియోజకవర్గంలోని మొత్తం వోట్లు 48,407. పోలైన వోట్లు 21,757.

కె. మురళీధరరావు (కాం) 11,591
యస్. బాపట్టి (సో) 7,483
బి. ఏకనాథరావు((ఫ్రంట్) 2,692.

ఖైజులో ఇంకొక కాంగ్రెసు గెలుపు

ఖైజులో కాంగ్రెసు అభ్యర్థి రామలింగస్వామిగారు గెలిచారు. అక్కడి వోట్లు మొత్తం 54,151. పోలైన ఓట్లు 22,994.

రామలింగస్వామి (కాం) 8698
కె. సీతారాం((ఫ్రంట్) 7694
టి. ఏకనాథ రావు (పీ. డబ్ల్యు.) 6602.

పత్రి నియోజకవర్గంలో సంస్థాన శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి రామారావుగారుఎన్నికైనార

ఈవారం తెలుగు జిల్లాలలో ఎన్నికల కార్యక్రమం

4 పార్లమెంటు, 18 శాసనసభ నియోజకవర్గాలలో పోలింగు

11 వ తేదీని

తెనాలి పార్లమెంటు ఎసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికలు

ఈ నెల 11 వ తేదీన తెనాలి పార్లమెంటు నియోజకవర్గంలో, దానికి చేరిఉన్న దుగ్గిరాల, తెనాలి, అమృతలూరు, రేపల్లె, బాపట్లశాసనసభ నియోజకవర్గాలలో పోలింగు ప్రారంభమవుతుంది. ఈ వివిధ నియోజకవర్గాల మొత్తం ఓటర్ల సంఖ్య 341801. ఇందు పార్లమెంటు స్థానానికి ముగ్గురు పోటీ చేస్తున్నారు. 1 కాంగ్రెసు 1 కమ్యూనిసు 1 కృషికార్ పార్టీ అభ్యర్థులు.

నియోజకవర్గంవారీగా ఓటర్ల సంఖ్య పోటీచేస్తున్న అభ్యర్థుల వివరాలను యీ దిగువ పొందుపరుస్తున్నాం.

(పార్టీల ఎన్నికల చిహ్నాలు : కాంగ్రెసు కొడికిక్కటిన ఎడ్లజత. కమ్యూనిసు ధాన్యం కంకి కొడవలి. కృషికార్ పార్టీ : ధాన్యం తూర్పారబడుతున్న మనిషి. కె. యం. పి.: సుడిపెచ్చులిస్తు పార్టీ: కొట్టు. షెడ్యూల్డు కులముల ఫెడరేషన్ : ఏనుగు రామాజ్య రిషత్తుఉదయబానుడు.)

తెనాలి పార్లమెంటు

1 జనరల్ స్థానం : ఓటర్ల సంఖ్య 341801.

పోటీచేస్తున్న అభ్యర్థులు— కొత్తా రఘురామయ్య (కాం) కె. సత్యనారాయణ (కమ్యూ) ఎన్. వెంకటసుబ్బారావు (కృషికు.)

ఎసెంబ్లీ నియోజకవర్గాలు

దుగ్గిరాల

1 జనరల్ స్థానం- ఓటర్ల సంఖ్య 62455 పోటీచేస్తున్న అభ్యర్థులు.

అవుతు రామిరెడ్డి (కాం) కోగంటి కోటయ్య (కమ్యూ) మారోతు నరసింహం (కృషిక్) అంకాల సైమన్ (స్వ) ఎక్కు పెట్టినవిల్లు. బ్రహ్మాండం బాలయోగి (స్వ. పడవ) పెరకలపూడి యేసురత్నం (స్వ. పుష్పం.)

తెనాలి

1 జనరల్ స్థానం. ఓటర్ల సంఖ్య 26455. పోటీచేస్తున్న అభ్యర్థులు-ఆలపాటి వెంకట్రామయ్య (కాం) పుట్టా రఘురామయ్య (కె. ఎం. పి) రావి సత్యనారాయణ (కృషికు) వన్నప [illegible] వెంక[illegible]

12 వ తేదీన

విజయనగరం కాకినాడ పెనుకొండ పార్లమెంటు శాసనసభ స్థానాలకు పోలింగు

జనవరి 12 వ తేదీన విజయనగరం కాకినాడ పెనుకొండ పార్లమెంటు నియోజకవర్గాలలోనూ, వాటికి చేరి ఉన్న 18 శాసనసభ నియోజక వర్గాలలోనూ పోలింగు ప్రారంభ మౌతోంది. పార్లమెంటు స్థానాలు మూడింటికి 13 మందిన్నీ, 15 శాసనసభ స్థానాలకు 50 మంది పోటీ చేస్తున్నారు. ఈ వివిధ నియోజకవర్గాల మొత్తం ఓటర్ల సంఖ్య 11,078860 రెండు పార్లమెంటు స్థానాలకు పోటీచేసే 13 మందిలో స్వతంత్రులు నలుగురు. శాసనసభ 15 స్థానాలకు పోటీ చేస్తున్న 50 మందిలో కాంగ్రెసు 12, సోషలిస్టు 8, కె. యం. పి. 7, కృషిక్ 3, కమ్యూ 3, స్వతంత్రులు 13, హిందూ మహాసభ 3, ముస్లింలీగు1.

వివిధ నియోజక వర్గాలు పోటీ చేస్తున్న అభ్యర్థులు నియోజకవర్గం వారీగా ఓటర్ల సంఖ్య వివరాలు యీ దిగువ పొందుపరుస్తున్నాం.

పార్లమెంటు

విజయనగరం

1 జనరల్ స్థానం పోటర్ల సంఖ్య 374684.

పోటీ చేస్తున్న అభ్యర్థులు : పసుమర్తి వీరభద్రస్వామి(కాం) కె. కృష్ణమూర్తి (కె. యం. పి.) బి. వెంకట సంజీవరావు (స్వ) ఎక్కు పెట్టిన విల్లు కె. సుబ్రమణ్యం (స్వ).

అసెంబ్లీ స్థానాలు

విజయనగరం

1 జనరల్ స్థానం 1 రిజర్వుడుస్థానం పోటర్ల సంఖ్య 146158.

ఇక్కడ జనరల్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెసు అభ్యర్థి ఉపసంహరించుకొన్నారు. అందువల్ల కాంగ్రెసు పోటీలేదు. పోగా పోటీ చేస్తున్నవారు.

జనరల్ : పూసపాటి విజయరామ గజపతిరాజు (సో).

రిజర్వుడు : చెన్న నూర్యనారాయణరావు (కాం) గంట్లాన సూర్యనారాయణ (సో) సాకేటి గురువులు [illegible] యం. పి.) గుడివాడ అప్పల [illegible] పుష్పం).

[illegible] పట్నం

[illegible] సంఖ్య 66642

[illegible] పూసపాటి [illegible]

ఆంధ్రజిల్లాలలో ఎన్నికల రోజువారీ ఫలితాలు

జిల్లా		కాంగ్రెసు [291]	ప్రజాసోషలిస్టు [29]	కమ్యూనిస్టు [16]	కమ్యూనిస్టు పార్టీ [61]	హిందూ మహాసభ [55]	ముస్లిం లీగు [56]	ఇతర పార్టీలు [10]	స్వతంత్రులు [208]	మొత్తం (పార్లమెంటు)
పార్లమెంటు :	30	1	—	—	...	—	—	—	1	2
రాష్ట్ర అసెంబ్లీ :		...	—	—	...	—	—	—	—	—
1. శ్రీకాకుళం	15	...	—	—	...	—	—	—	—	—
2. విశాఖపట్టణం	14	...	—	1	...	—	—	—	—	1
3 తూ.గోదావరి	16	2	1	1	1	—	1	—	—	6
4. ప. గోదావరి	12	...	—	—	...	—	—	—	—	—
5. కృష్ణా	12	...	—	—	...	—	—	—	—	—
6. గుంటూరు	18	...	1	—	2	—	—	—	1	4
7. నెల్లూరు	13	3	2	—	3	—	—	—	—	8
8 చిత్తూరు	12	...	—	1	...	—	—	—	—	1
9. కడప	8	...	—	—	...	—	—	—	—	—
10. కర్నూలు	8	...	—	—	...	—	—	—	—	—
11 బళ్లారి	8	4	—	—	...	—	—	—	2	6
12. అనంతపురం	9	...	—	—	...	—	—	—	—	—
13. మద్రాసు	8	...	—	—	...	—	—	—	—	—
మొత్తం సీట్లు : (అసెంబ్లీ)	153	9	4	3	6		1		3	26

ఎన్నికల రోజువారీ ఫలితాలు

పార్లమెంటు	కాంగ్రెసు	సోషలిస్టు	ప్రజాసోషలిస్టు	జనసంఘం	యునైటెడ్ సోషలిస్టు	కమ్యూనిస్టు	కమ్యూనిస్టు పార్టీ	హిందూ మహాసభ	కృషికార్ లోక్	షెడ్యూల్డు కులముల ఫెడరేషన్	స్వతంత్రులు	ఇతర పార్టీలు	మొత్తం
ప్రజాప్రతినిధులసభ	21	...	2	...	2	—	...	...	...	3	1		29
రాష్ట్ర అసెంబ్లీలు													
మద్రాసు 375	29	1	7	...	...	10	...	3	1	9	8		68
హైద్రాబాద్ 175	38	6	...	...	...	—	23	...	3	6	6		82
మైసూరు 99	3	...	...	...	...	—	...	...	...	...	...		3
ఒరిస్సా 140	15	2	...	...	...	1	...	...	...	5	8		31
మధ్యప్రదేశ్ 232	61	1	3	...	...	—	...	...	...	12	1		78
ఉత్తరప్రదేశ్ 430	...	...	...	...	...	—	...	...	...	...	...		...
వింధ్యప్రదేశ్ 60	...	...	...	...	...	—	...	...	...	...	1		1
హిమాచల్ 36	24	...	3	...	...	—	...	...	1	8	...		36
బొంబయి 315	31	3	...	...	...	—	...	...	1	1	3		39
బీహారు 330	1	...	...	...	...	—	...	...	...	...	...		1
అస్సాం 108	5	...	...	...	...	—	...	...	...	1	1		7
ప. బెంగాల్ 238	1	...	...	...	...	—	...	...	...	...	...		1
కూర్గు 24	...	...	...	...	...	—	...	...	...	...	...		...
ఢిల్లీ 48	1	...	...	1	...	—	...	...	...	...	...		2
మధ్యభారత్ 99	1	...	...	...	...	—	...	...	...	...	...		1
వింధ్యా 60	...	...	1										1

ఫిబ్రవరి 12 నుంచీ రాష్ట్ర సత్యాగ్రహం

ఆంధ్రరాష్ట్ర స్థాపన సలహా సంఘ నిర్ణయం

(స్వకీయవిలేఖరి)

విజయవాడ, జనవరి 10: ఆంధ్రరాష్ట్ర స్థాపన సలహా సంఘం, నిన్న యిచట స్వామి సీతారాం అధ్యక్షతన సమావేశమై, ఆంధ్రరాష్ట్రాన్ని సాధించేనిమిత్తం ఫిబ్రవరి 12 వ తేదీ నుంచి సత్యాగ్రహం ప్రారంభించుటకు నిశ్చయించింది.

శాన్లేండ్ల క్రితం మహాత్మాగాంధి భౌతికదేహావశేషం పవిత్రనదీతీరయమునలని మజ్జనమైన పుణ్యదిన మునుటచే, సత్యాగ్రహ ప్రారంభానికి ఆ రోజు ముహూర్తం నిర్ణయించారు.

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహోద్యమాన్ని ఉద్దీపింప చేసేందుకు గానుశాసనసభల కనుగుణంగా ఎన్నికయిన ఆంధ్ర ప్రతినిధుల సమావేశం ఫిబ్రవరి 17 వ తేదీన యేర్పాటు చేయాలని యీలోగా అంగబలాన్ని అర్థబలాన్ని సమీకరించాలని యీ సమావేశంలో తీర్మానించారు.

ఈ తీర్మానంలో యింకా యిలా ఉన్నది. సత్యాగ్రహానికి సమీకరించిన వారిని 25 మంది చొ. న జట్లు జట్లుగా విభాగించాలి. ప్రతిజట్టుకు రెండు వారాలపాటు సత్యాగ్రహ శిక్షణయివ్వాలి. సత్యాగ్రహ నిర్వహణకు తగిన కేంద్రాలను యేర్పాటుచేస్తు జిల్లా కొక ఆర్గనైజరును నియమించాలి. సత్యాగ్రహ కేంద్రకార్యాలయాలకు తగినంత అంగబలాన్ని, సాధనసంపదను సమకూర్చాలి."

ఈ ఉద్యమానికంతకూ నాయకత్వం వహించి నడపవలసిందిగా స్వామీజీని అర్థించారు.

జనవరి 7 వ తేదీన ఆంధ్రహరిజనలో వివరించిన సత్యాగ్రహ కార్యక్రమాన్ని ఆమోదించారు.

హరిజనలో సత్యాగ్రహ కార్యక్రమం యిలా వివరించబడింది.

"పరిపాలనా వ్యవహారాలన్నీ తెలుగుభాషలో నిర్వహింపబడాలి. ప్రైవేటు సంస్థలుగూడా యీపద్ధతి నేఅనుసరించాలి.

తెలుగుభాషలో వ్యవహారాలునిర్వహించడానికి ఒప్పుకోని వారితో బ్రతిమాలో, అవసరమైతే వారిముందు సాష్టాంగ ప్రణామంచేసి అయినావారిని ఒప్పించాలి. ఇది పికిటింగ్ గాదు. ప్రార్థనాపూర్వకంగా ప్రోత్సహించడం మాత్రమే అవుతుంది.

తెలుగు భాషలో వ్యవహారాలు నడపడానికి, స్థానికసంస్థలకు, కోర్టులకు, విద్యాసంస్థలకు, ఉభయశాసనసభలకు, రెండు వారాలు గడువుతో నోటిపిచ్చబడుతుంది. బియ్యంపొట్లాలు లైసెన్సు లేకుండా వస్తుమార్పిడిపద్ధతి నూలుకు గాని లేక వెండి నాణెములకుగాని, అమ్మవలెను. రాగి నాణేలు, కాగితపు నాణెములుగాని యిచ్చేవారిపట్ల కొంత వివక్షత చూపాలి.

ఇక[illegible]

[illegible]లు కావాలి. విరాళాలిచ్చినవారి పేర్లు ఆంధ్ర హరిజనలో ప్రచురింపబడును.

నిన్నటి సమావేశానికి స్వామీజీ, నేతి చలపతిరావు, డా॥ అమందర్ల చరపతిరావు, అమందర్ల గోపాలరావు మొదలి నారాయణరావు, గోపరాజు రామచంద్రరావు, ఉప్పులూరి వెంకట కృష్ణయ్య, పిల్లుట్ల భావనారాయణ, పంపత్కుమారాచారి, కృష్ణా జిల్లా విద్యార్థి ఫెడరేషన్ పళ్ళుడొకడు సహా 28 మంది హాజరైనారు.

ఆర్. కె. రామలింగారెడ్డి ప్రభృతు లెందరు సత్యాగ్రహానికి పూర్తిగా సహాయపడెదమని హామీయిస్తూ తెలిగ్రాంటు పంపారు. కొత్త మంత్రివర్గం యేర్పడేదాకా అనగా మే 1 వ తేదీ దాకా యేర్పర్యకు పూనుకోవద్దని కోరుతూ, మద్రాసునుండి హరినారాయణగారు వ్రాశారు.

ఈ ఉద్యమం నిమిత్తం, స్వామీజీ నేతి చలపతిరావుగారలు వెంటనే ఆంధ్రలో పర్యటన ప్రారంభిస్తారు.

ఈ పర్యటన నెల్లూరు జిల్లాలోగాని గుంటూరు జిల్లాలో గాని ప్రారంభం కావచ్చు.

సత్యాగ్రహ కేంద్ర కార్యాలయం గుంటూరులో యేర్పాటు కావచ్చునని యు. పి. ఐ. విలేఖరి తెలుపుతున్నాడు.

సంకీర్ణ ప్రభుత్వాలే మా అశయం

కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

హైదరాబాదు, జనవరి 9: తమ పార్టీవారికి మెజారిటీ వచ్చి నా కూడా తాము ఏకపక్ష ప్రభుత్వం స్థాపించబోమనీ, అభివృద్ధికరమైన అన్నిపార్టీల ఆసరాతోనూ సంకీర్ణప్రభుత్వం స్థాపించడమే తమపరమాశయమనీ, వారు కావలెనన్నట్లయితే కాంగ్రెసువారిని కూడా అందులో కలుపుకొంటామని కమ్యూనిస్టు అగ్రనాయకుడు అజయ్ ఘోష్ యివాళ ఉద్ఘాటించారు.

తామేగనక అధికారానికి వస్తే, బాధ్యతఎరిగి చట్టబద్ధంగా ప్రవర్తించడానికి తాము సిద్ధంగాఉన్నామనీ అధికార నిర్వహణవిషయంలో కమ్యూనిస్టులు జంకుగొంకులు సుతరామూ పడరనీ ఆయనచెప్పారు.

టెండరు నోటీసు

పార్వతీపురం పంచాయితీఆఫీసు

ఈ దిగువ వివరించిన పనులకు 9-1-1952 తేదీ సాయంకాలము 4-0 గంటల లోగా, పార్వతీపురం పంచాయితీ ఆఫీసుకు, శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి అందేటట్టుగా సీలు టెండర్లు పంపవచ్చును. టెండరు పంపగోరువారు, ఎప్లికేటు పైకము నకు నూటికి రూ వంతున ధరావత్తు చెల్లించవలెను. ధరావత్తులేని టెండర్లు అంగీకరించబడవు. తదితరబోగట్టాలు పంచాయితీ ఆఫీసువారి పేర్లు ఆంధ్ర హరిజనలో ప్రచురింపబడును.

నిన్నటి సమావేశానికి స్వామీజీ, నేతి చలపతిరావు, డా॥ అమందర్ల చరపతిరావు, అమందర్ల గోపాలరావు మొదలి నారాయణరావు, గోపరాజు రామచంద్రరావు, ఉప్పులూరి వెంకట కృష్ణయ్య, పిల్లుట్ల భావనారాయణ, పంపత్కుమారాచారి, కృష్ణా జిల్లా విద్యార్థి ఫెడరేషన్ పళ్ళుడొకడు సహా 28 మంది హాజరైనారు.

ఆర్. కె. రామలింగారెడ్డి ప్రభృతు లెందరు సత్యాగ్రహానికి పూర్తిగా సహాయపడెదమని హామీయిస్తూ తెలిగ్రాంటు పంపారు. కొత్త మంత్రివర్గం యేర్పడేదాకా అనగా మే 1 వ తేదీ దాకా యేర్పర్యకు పూనుకోవద్దని కోరుతూ, మద్రాసునుండి హరినారాయణగారు వ్రాశారు.

ఈ ఉద్యమం నిమిత్తం, స్వామీజీ నేతి చలపతిరావుగారలు వెంటనే ఆంధ్రలో పర్యటన ప్రారంభిస్తారు.

ఈ పర్యటన నెల్లూరు జిల్లాలోగాని గుంటూరు జిల్లాలో గాని ప్రారంభం కావచ్చు.

సత్యాగ్రహ కేంద్ర కార్యాలయం గుంటూరులో యేర్పాటు కావచ్చునని యు. పి. ఐ. విలేఖరి తెలుపుతున్నాడు.

సంకీర్ణ ప్రభుత్వాలే మా అశయం

కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

హైదరాబాదు, జనవరి 9: తమ పార్టీవారికి మెజారిటీ వచ్చి నా కూడా తాము ఏకపక్ష ప్రభుత్వం స్థాపించబోమనీ, అభివృద్ధికరమైన అన్నిపార్టీల ఆసరాతోనూ సంకీర్ణప్రభుత్వం స్థాపించడమే తమపరమాశయమనీ, వారు కావలెనన్నట్లయితే కాంగ్రెసువారిని కూడా అందులో కలుపుకొంటామని కమ్యూనిస్టు అగ్రనాయకుడు అజయ్ ఘోష్ యివాళ ఉద్ఘాటించారు.

తామేగనక అధికారానికి వస్తే, బాధ్యతఎరిగి చట్టబద్ధంగా ప్రవర్తించడానికి తాము సిద్ధంగాఉన్నామనీ అధికార నిర్వహణవిషయంలో కమ్యూనిస్టులు జంకుగొంకులు సుతరామూ పడరనీ ఆయనచెప్పారు.

టెండరు నోటీసు

పార్వతీపురం పంచాయితీఆఫీసు

ఈ దిగువ వివరించిన పనులకు 9-1-1952 తేదీ సాయంకాలము 4-0 గంటల లోగా, పార్వతీపురం పంచాయితీ ఆఫీసుకు, శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి అందేటట్టుగా సీలు టెండర్లు పంపవచ్చును. టెండరు పంపగోరువారు, ఎప్లికేటు పైకము నకు నూటికి రూ వంతున ధరావత్తు చెల్లించవలెను. ధరావత్తులేని టెండర్లు అంగీకరించబడవు. తదితరబోగట్టాలు పంచాయితీ ఆఫీసువారి పేర్లు ఆంధ్ర హరిజనలో ప్రచురింపబడును.

నిన్నటి సమావేశానికి స్వామీజీ, నేతి చలపతిరావు, డా॥ అమందర్ల చరపతిరావు, అమందర్ల గోపాలరావు మొదలి నారాయణరావు, గోపరాజు రామచంద్రరావు, ఉప్పులూరి వెంకట కృష్ణయ్య, పిల్లుట్ల భావనారాయణ, పంపత్కుమారాచారి, కృష్ణా జిల్లా విద్యార్థి ఫెడరేషన్ పళ్ళుడొకడు సహా 28 మంది హాజరైనారు.

ఆర్. కె. రామలింగారెడ్డి ప్రభృతు లెందరు సత్యాగ్రహానికి పూర్తిగా సహాయపడెదమని హామీయిస్తూ తెలిగ్రాంటు పంపారు. కొత్త మంత్రివర్గం యేర్పడేదాకా అనగా మే 1 వ తేదీ దాకా యేర్పర్యకు పూనుకోవద్దని కోరుతూ, మద్రాసునుండి హరినారాయణగారు వ్రాశారు.

ఈ ఉద్యమం నిమిత్తం, స్వామీజీ నేతి చలపతిరావుగారలు వెంటనే ఆంధ్రలో పర్యటన ప్రారంభిస్తారు.

ఈ పర్యటన నెల్లూరు జిల్లాలోగాని గుంటూరు జిల్లాలో గాని ప్రారంభం కావచ్చు.

సత్యాగ్రహ కేంద్ర కార్యాలయం గుంటూరులో యేర్పాటు కావచ్చునని యు. పి. ఐ. విలేఖరి తెలుపుతున్నాడు.

దక్షిణ రైల్వే

"స్మాల్సు"కన్ సైక్ మెంట్ల రీఖుకింగు.

గుడ్సుయార్కు యు, పార్శెల్సు

యార్కు యు "స్మాల్సు" కన్ సైక్ మెంట్ల రీ-బుకింగులో అవసరమైన కాలహరణము తగ్గించుటకు గాను, ప్రస్తుతము అమలులో నున్న నిర్బంధములు వగైరాలకు లోబడి ప్రైవేటుద్యోగులకు తెలియపరచకుండకనే, అట్టి కన్ సైక్ మెంట్లను రీ-బుక్ చేయుటకు ఈ రైల్వే స్టేషన్ మాస్టర్లకు అధికారమివ్వబడినది. వాటిని రీ-బుక్ చేయదలచిన కన్ సైనర్లు గాని కన్ సైనీలు గాని, డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటుకు గాని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుకు గాని తెలియపరచకుండగనే, సరాసరి గమ్యస్థానపు స్టేషన్ మాస్టర్లకు వ్రాసుకొనవలసినదిగా కోరబడుచున్నారు. ఓరిజినలులో అందుకు సంబంధించిన రైల్వే రశీదున్ను, సరిగా పూర్తిచేసి సంతకం చేసిన క్రొత్త భర్యార్థింపు నోటున్ను రీ-బుకింగుకు పెట్టుకొనిన దరఖాస్తులతో తప్పని సరిగా జతపరిచి పంపవలెను.

ఈ కన్ సైక్ మెంట్ల ప్యాకింగు సరిగా లేనట్లు కనుగొనబడినయెడల, కన్ సైనీలు గమ్యస్థానమున వాటిని డెలివరీ తీసుకొని, భద్రముగా ప్యాకింగుచేసి రీ-బుకింగుకు యివ్వవలెను.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

చిట్ టెండరు నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 6-2-52 తేదీ సాయంత్రం 4 గంటలవరకు యీదిగువ నుదహరింపబడిన పనికిగాను ఏలూరు హైవేసు డివిజనలు యింజనీరుగారిచే సీలు టెండర్లు తీసుకోబడి అదినమునకే సాయంత్రము 4-15 నిమిషములకు తెరువబడునని యిందుమూలముగా ప్రచురించడమైనది.

2. 25-1-1952 తేదీ లగాయితు సదరు పనికి సంబంధించిన ప్లానులు షెడ్యూళ్లు వగైరాలతో ఫారములు ఏలూరు హైవేసు డివిజనలు యింజనీరు ఆఫీసు మేనేజరుగారివల్ల దరఖాస్తుమీద రు. 30-0-0 ఖరీదున్నూ అరిరుపై అమ్ముకపున్ను రు. 0 7 6 లున్నూ చెల్లించినమీదట ఆఫీసు పని చేయు కాలములో అమ్మబడును.

3. సదరు టెండరుకు కావలసినడిపాజిటు సొమ్ము చెల్లించిన చలానాయున్నూ యిన్ కమ్‌టాక్సు చెల్లించబడినట్లు రుజువుచూపు సదరు అధికారుల యొద్దనుండి పొందబడిన సర్టిఫికెటు [illegible]



గ్రైపెండ్
GRIPEND
బిడ్డల చికిత్స

పిన్నబిడ్డ చేష్టలు, ఆహారీభవత, కడుపుప్పరం. మొదలగు పిడుగు తుగ్మతలకు. పండ్లు వచ్చేకాలంలో అమూల్యమైనది. బిడ్డలను మంచి ఆరోగ్యంలో ఉంచుతుంది.
ధర సీసా రు. 1-4-0

తయారుచేసినది :
విల్ ఫ్రెడ్ పెరీరా లి॥
3 మిస్టన్ లా,
మద్రాసు & బ్రాంచీలు

మద్రాసు రేసులు 1951-52

జనవరి మీటింగు

శనివారము 12 జనవరి 1952.
"గిండీ" కప్

మంగళవారము 15 జనవరి 1952.
"కిలగంగ" కప్.

ఎన్నికల ప్రకటన

శ్రీ కాకుళం పార్లమెంటు నియోజకవర్గ పీటర్లు పువ్వుగుర్తుగల పెట్టెలో తమ ఓటు దయచేయండి.
స్వతంత్ర అభ్యర్థి
బొడ్డువల్లి రాజగోపాలరావు

శుభవార్త అర్థరు విచ్చి నేడే తెప్పించుకొని లాభము పొందండి.
రీ సెల్సుతో నడుము లేదియో
కేవలము 25-0-0 లోనే
ఉడుకుడుకుమవార్తలు ఉమంచిమంచిపాటలు వద్యములు ఉమనోహరకథలు విని ఆనంద మొందవలెనన్న నేడే అర్థరుచిచ్చి తెప్పించుకొని ఆనంద మొందండి. పేట్రిబాగ్ ఇంకను కావలసినవస్తువులు వెంటనే ఉచితముగా ఇవ్వబడును. వెల-పావర్ఫుల్ సెట్ (1నం) 30-0-0 పొదారణమైనది (2నం) 25-0-0 మూచనః తమఅడ్రసు ఇంగ్లీష్‌లో నైన హిందీలోనైన స్పష్టముగా వ్రాయండి.
VIGYAN KENDRA. (A.P.M.)
JULLUNDUR CITY. (E. P)

పేటెంటు ప్రకటన

కాకినాడ కాపురస్తులు శ్రీపాద రామయ్య అనే పేరుతో వ్యవహరించే వ్యాపారములో ఆంధ్రా బ్యాంకి కాకినాడవారికి మెసర్సు శ్రీపాద రామయ్య 5-1-52 తేదీనాటికి యివ్వబడిన మొత్తము రు. 25,697-0-8 లకు [illegible]టీగా యివ్వబడిన

పరేంద కోటలో ప్రేలుడు

ప్రభుత్వ ప్రకటన

నీకింద రాబాదు, జనవరి 8: "ఉస్మానాబాదు జిల్లా పరేందలోని పాతకోట యందు డిసెంబరు 21 వ తేదీనాడు ఒక పెద్దప్రేలుడు జరిగింది. అందులో ముగ్గురు పోలీసులు హతులైనారు" అని సంస్థాన ప్రభుత్వం వారు ఇవాళ ఒకప్రకటన చేశారు.

అందులో ఇంకా ఇలా ఉన్నది. "ఆప్రేలుడు ఫలితంగా రెగ గొట్టబడిన సల్లరాతి ముక్కలు మూడు నాలుగు ఫర్లాంగులదూరం దాకా కూడ పోయి పడ్డాయి. కాంబునుండు మూరికి దూసు పడిపోయిన ఒకరాయి ఆసమీపంలోని ఒక యింటి గోడకు రివ్వున తగిలి దానిని భిన్నాభిన్నంచేసింది. మరి కొన్ని రాళ్లు స్థానిక బాలికా పాఠశాలలో ఏర్పాటుచేయబడిన పోలీసు బూతు వెంటకు పోయి పడ్డాయి. తాతిల నాటి ఆగొప్పకోట కట్టడం చాలా దెబ్బతిన్నది. కొరంగేలు కాలంనాటి నుండి కూడ ఈకోటలో పెద్దమందుగుండు కోటి ఒకటి ఉండినట్టు కనబడుతుంది. అందులో భూగర్భాన ఎన్నో గదులున్నాయి. అందులో ఒకదానిలోనే ఈప్రేలుడు సంభవించింది. అందులో సుమారు 4, 5 అడుగుల ఎత్తుగల నుట్టిపాత్రలు చాలా ఉండినట్లూ, అవి నేలలో పాతుకొని యున్నట్లు బాటినిండా బహుశా తుపాకీమందు నింపబడి వుండివుంటుం దనీ పరిశీలనను బట్టి తోస్తున్నది.

పరిస్థితులను బట్టి ఇందు విషయమై సాగించిన దర్యాప్తును బట్టి నడరు పోలీసులు ఆగదిలో ప్రవేశించి వుంటారనీ, అక్కడ నేలలో ఈపాత్రల ముఖాలు చూచి బాటిలో ఏమున్నదో వివరంగా చూద్దామని నిప్పులు వలిగించి వుంటారనీ. లేదా యే దారి బంగా చుట్టపీక ముట్టించి వుంటారనీ అనిస్థిరవలు ఆపాత్రలమీద తగిలి అవి అంటుకొనివుంటాయనీ స్పష్టపడుతున్నది."

హైదరాబాదులో ఆయుధ ధారణ పై ఆంక్ష

హైదరాబాదు, జనవరి 8: ఈ నెల 15-వ తేదీనాడు హైదరాబాదు నగరంలో పోలీసు తత్పరదర్శంగా నగరంలో శాంతిభద్రతలకు ఎలాటిభంగమూ రాకుండగలందులకై ఊరేగింపులోనూ, సభా సమావేశాల్లోనూ బాటి సమీపప్రాంతాల్లోనూ ఎవరూ ఏలాటి ఆయుధాలుగాని, లాఠీలూ కర్రలూ వగైరాగాని ఈ నెల 14-వ తేదీవారాత్రి ఫరేంద్రగూడదని హైదరాబాదు పోలీసు కమిషనరు నిషేధాజ్ఞ జారీచేశారు. పోలీసు రోజున అసలు ఊరేగింపులూ సభా సమావేశాలే జరపగూడదని కూడ కట్టడి చేశారు.

చెనాలో బ్రిటిష్

పర్షియాకు అమెరికా సైనిక సహాయం

కెహరాన్‌లో దర్పలు

వాషింగ్టన్, జనవరి 7: సైనిక సహాయం చేయడానికి అమెరికా విధించే షరతులను పర్షియా అనులు పరిచే విషయంపై ప్రస్తుతం టెహరాన్‌లో సంభాషణలు జరుగుతున్నవని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు. ఈ ఏడాది సుస్థిరాభివృద్ధి రాజ్యాలకు సైనిక సహాయం చేసే నిమిత్తం కాంగ్రెసు ఆ దా పు 40 కోట్ల డాలర్లు మంజూరు చేసినది.

చతుర్థ సూత్ర ప్రణాళిక నమనరించి ఈ ఏడాది పర్షియాకు 2,80,00,000 డాలర్లు సహాయం చేయడానికి అమెరికా అంగీకరించినది. ఈ సందర్భంలో గతవారాంతం టెహరాన్‌లోని అమెరికన్ రాయబారి లూయ్ హెండర్సన్ కు పంపిన లేఖలో ఆ మొత్తాన్ని తిరిగి నట్టుగా ఖర్చు చేయడానికి పర్షియా ప్రధాని డాక్టర్ మొసాదిక్ హామీ ఇచ్చారు. ఆంగ్లేతర ఐక్యరాజ్య సమితి ప్రణాళికకు కట్టుబడి పర్షియా వ్యవహరిస్తుందని కూడా మొసాదిక్ హామీ ఇచ్చారు.

చతుర్థ సూత్ర ప్రణాళికరీత్యా చేసే సహాయానికి గాను ఈ హామీ చాలు నని అన్నారు. అయితే అంతర్జాతీయ సామరస్యం పెంపొందించడానికి, ప్రపంచ శాంతి రక్షించడానికి జరిగే కృషిలో పాల్గొనడానికి అంగీకరించకపోతే ఏదేశానికి కాని ఆర్థిక, సాంకేతిక సహాయాలు చేయకూడదని అమెరికా పరస్పర భద్రతా చట్టం విధిస్తున్నది.

తిరిగి ఎన్నికలు జరపడంపై మజ్లీస్ చర్చ

టెహరాన్, జనవరి 8: పర్షియాలో స్వతంత్ర ఎన్నికలు జరపడానికి తీసుకొన బలనిన చర్యలపై చర్చించే నిమిత్తం పార్లమెంటు ప్రతినిధుల సభ ఈ లోజున ప్రత్యేక సమావేశం జరిపినది. ప్రధానమంత్రి డాక్టర్ మహమ్మద్ మొసాదిక్ ఈ సమావేశానికి హాజరు కాలేదు. పార్లమెంటు పర్యవేక్షణాధికారుల క్రింద ఎన్నికలు తిరిగి జరపాలంటూ ప్రభుత్వ వ్యతిరేక పక్ష సభ్యులు ప్రతిపాదించిన బిల్లుపై ప్రస్తుతం చర్చ జరుగుతున్నది.

ప్రధాని సమక్షంలో చర్చించ తలుస్తున్న కారణం చేత సమావేశానికి హాజరుకావలసినదని కోరుతూ అధ్యక్షుడు ఆయనకు ఒక లేఖపంపారు. ఆ లేఖకు సమాధానంగా పార్లమెంటు భవనంలో తన కొట్టి రక్షణ లేదని ప్రధాని మొసాదిక్ గతరాత్రి తెలియపరిచారు.

ప్రధాని సమాధానంపై పార్లమెంటు అధ్యక్షుడు ఈరోజున ఇలా వ్యాఖ్యానించారు:-"ప్రధాన మంత్రి పదవిలో ప్రవేశించిన తరువాత డాక్టర్ మొసాదిక్ చేసిన మొదటిపని పార్లమెంటు భవనంలో తలదాచుకొనడమే. ఆవాడు పార్లమెంటుకు వెలుపల తనకొట్టి రక్షణ [illegible] ఈ బొగ్గుగనులలో నుండి

ఇండియా-నేపాల్ ప్రభుత్వాల సంప్రతింపులు

ఢిల్లీ, జనవరి 8: పెట్ట రహదారీ మార్గములను విమాన రహదారులను అభివృద్ధిచేయడానికి నేపాలు ప్రభుత్వము కొన్ని స్కీములను సంకల్పించింది. నేపాలులో తాంతితపాలా సౌకర్యములను వ్యవసాయ పరిశ్రమలను వృద్ధి చేయుటకు కూడా కొన్ని పథకములను నేపాలు ప్రభుత్వం తీయారుచేసింది. వీటినిగూర్చి సంప్రతించుటకై నేపాలు ప్రధానమంత్రి కోయిరాలా గారునూ, ఆయన సహచరమంత్రులు ఇంకా పలువురునూ ఢిల్లీకి వచ్చారు. నిన్నటిదినము భారతప్రధాని నెహ్రూ గారితో మాట్లాడిరి. నేడు భారత ప్రభుత్వ రైల్వే రహదారి శాఖా మంత్రి యస్. గోపాలస్వామి అయ్యంగారితో కలిసి మాట్లాడిరి. ఇండియా సరకు సుంకం తింతి నేపాలుశాఖ డైరెక్టరు జనరలు కూడా యీ సంప్రతింపుల సందర్భంలో హాజరైరి.

కాల్టెక్స్ కంపెనీ రాయబారవర్గం

న్యూఢిల్లీ, జనవరి 8: ఇండియా తూర్పుకోస్తాలో పెట్రోలియం శుద్ధి చేసే యంత్రాగారాన్ని ఒకదానిని నెలకొల్పుటానికి కాల్టెక్స్ ఆయిల్ కంపెనీవారికి అనుమతి ఇవ్వబడింది; తూర్పుయైపు ప్రభుత్వంతో లిఖిత పూర్వకంగా ఒడంబడిక ప్రాసుకొనేందుకుగాను కాల్టెక్స్ ఆయిల్ కంపెనీవారు జనవరి 15 వ తేదీన న్యూఢిల్లీకి ఒక రాయబారవర్గాన్ని పంపబోతున్నారు. ఈ రాయబార వర్గంలో 8 గురు సభ్యులు ఉంటారని తెలుస్తున్నది.

పూర్తి ఈ యంత్రాగారాన్ని కలకత్తాలో నిర్మించాలా లేక విశాఖపట్నంలోనా, మద్రాసులోనా అనే దేది యింకా నిర్ణయం కాలేదు. ఒడంబడిక ప్రాసుకొన్న తర్వాత కంపెనీవారే సర్వేజరిపి అనువైన స్థలాన్ని నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

బొగ్గుగనుల రక్షణ ఆర్డినెన్సు

నేలబొగ్గు దుర్వినియోగ నివారణకు ప్రభుత్వచర్య

ఢిల్లీ, జనవరి 8: నేలబొగ్గుగనులలోని నేలబొగ్గు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తచేయుటకున్ను బొగ్గుగనులలో పనిచేసేవాండ్లకు ప్రమాదాలు కలుగకుండా చూచుటకున్ను నేలబొగ్గు వ్యవహారమండలి నొకదానిని నియమిన్తూ నేడు ఇండియా గవర్నమెంటు ఒక ఆర్డినెన్సును జారీచేసింది. ప్రభుత్వానికి చెందిన బొగ్గుగనుల కన్నింటికీ ఈ ఆర్డినెన్సు వర్తించును. బొగ్గుగనుల కమీషనరగ ఏ.బి.సుబ్బారావు ప్రస్తుతం ఈమండలికి చేయిర్మనుగా [illegible] గనులకు

వ్యావహారిక భాషోద్యమం

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి సమీక్ష

మద్రాసు, జనవరి 8: ఆంధ్రవిజ్ఞానపరిషత్తువార్షికోత్సవమున నిన్న వై.యం.సి.ఎ లో జరిగిన సభలో 'సాహిత్య స్రష్టలు' అనే విషయంమీద ఉపన్యసిస్తు దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు గత 50 సం॥ల సాహిత్య చరిత్రను సమీక్షించారు. సభకు ఆడవి బాపిరాజుగారు అధ్యక్షత వహించారు.

బాపిరాజుగారు సభను ప్రారంభిస్తూ పాశ్చాత్య దేశములో చరిత్రను ప్రచారం చేయడం ఉద్దేశంతో సేర్పిన విద్యఅని, చరిత్రను ప్రచురణ చిత్రాల ద్వారా, సినిమాల ద్వారా, ఇంకా అనేక విధాలుగా ప్రచారము చేస్తారని శాని మన దేశములో వ్యక్తులను కాస్య పురుషులంగా చేయడమే అలవాటనిన్ని చెప్పారు. "వ్యక్తిత్వ విషయానికి సంబంధించిన చిన్నచిన్న విషయాలు సేకరించిన మహాచరిత్రలో కొవలసిన కొద్ది భాగాలే చరిత్రకు తీసుకొంటారు. ఈ పద్ధతి యేగానికి ఈ 50 సం.ల చరిత్ర జీవము వంటిది. ఈ చరిత్ర సాహిత్యాభ్యుదయమునకు చాలా అవసరమని, కృష్ణశాస్త్రిగారు చెప్ప బోయే సాహిత్యాభ్యుదయములు సాహిత్య చరిత్రకు చాలా తోడ్పడతాయ"ని వక్కాణించారు.

తరువాత శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రిగారు 'సాహిత్యస్రష్టలు'పై ఉపన్యసిస్తూ ఇలా చెప్పారు.

"నేను 1897 సం॥లో విశాఖపురంలో కవులవంశములో జన్మించినాను. అప్పుడే కవ్యశులక్కం, ప్రతాపరుద్రీయం పుట్టినవి. సంప్రదాయము గా నాకు కూడా కవిత్వము, కవిత్వ విమర్శలలో అభిరుచి, జన్మతః వచ్చినవి. అవి జమీందారులు కవులకు, వారి కవిత్వము మెచ్చి, ఆగ్రహారము లిచ్చి, కవిత్వమును ప్రోత్సహించే రోజులు. కవిత్వములో మాలికలు చెప్పేవారు, అష్టావధానములు చేసేవారు, శతావధానాలు చేసేవారు. చాలా గౌరవముగా బహూకరించుబడుతూ ఉండేవారు. నేను చిన్నప్పటినుండి, ఆస్థాన కవులు, కవిత్వ చర్చల వాతావరణంలో పెరిగాను. వెంకట్రాము కవులకు, తిరుపతికవులకు సాహిత్యయుద్ధం జరుగుతున్న రోజులవి. లింగకవి, లింగకవి మరుగుడు, వీరల చరిత్రనుండి నాకు మొదటి ఉత్సాహము పుట్టి, 10 వ ఏటనే శ్రీరామజననం మీద 100 పద్యాలు రచించాను. అప్పటినుండి 1915 వ సం. వరకు, పారస్వరంలో పెద్దమార్పు లేమీ రాలేదు. జాతిబద్ధకంగా నడిచింది. 1915 వ సం. లో శ్రీపురజాడ అప్పారావుగారు మరణించారు. అప్పుడే మతి, సంఘ, భాషా సంస్కరణోద్యమము ప్రారంభించింది ఈ ఉద్యమము వ్యవహారికము కోసము విశాఖ పట్టణంలో పుట్టినది. శ్రీపానుగంటి లక్ష్మీనరసింహంగారు, కూచి [illegible] దగ్గుమల్లకు

రాష్ట్రవార్తలు

మంగళగిరి

ఈ ఊరి గ్లాస్ పండము వార్షికోత్సవము శ్రీయుడత్తా వీరాస్వామిగారి అధ్యక్షతక్రింద జరుపబడినది. కార్యదర్శి డాక్టరు కె. నాగభూషణంగారు సంవత్సర నివేదిక చదువుతూ యిప్పటి వరకు జరిగిన కృషిని తెలియజేశారు. శ్రీ ప్రకడి బాలసాయిగారు గ్రంథాలయముల వల్ల ప్రజలకు ఏ విధముగా విజ్ఞానము గలుగుతున్నది తెలుపుతూ గ్రంథాలయములకు స్వంత భవనము నిర్మించుటకు దాతలు విరివిగా విరాళములు యివ్వవలెనని చెప్పారు.

శ్రీ పుడతా వీరాస్వామిగారు అధ్యక్షులుగాను శ్రీ డా॥ కె. నాగభూషణంగారు కార్యదర్శిగాను ఎన్నికైనారు. ప్రమిలా, నాగమణి అను బాలికలచే పాటకచ్చేరి జరుపబడినది. అల్పాహార విందుతో సభ విరమించబడెను.

పంచాయితీ బోర్డువారు నూతనముగా స్థాపించిన ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవము శ్రీ పంబూరుపేరాంజనేయులుగారిచేజరుపబడెను. ఈసందర్భంలో ప్రకడి బాబుగారి అధ్యక్షతన సభ జరిగినది. శ్రీ అప్పారావు వెంకటసుబ్బరాయ సిద్ధాంతిగారు విద్యావిధానమును గూర్చి విద్యవల్లనే విజ్ఞానము మానవుడు పొందవచ్చునని చెప్పారు. పంచాయితీ బోర్డు అధ్యక్షులగు శ్రీ కాళంగి వెంకటరత్నంగారి అభివందనములతో సభ సమాప్తి కెందినది. పిల్లలకు పెద్దలకు పండ్లు తాంబూలములు యివ్వబడెను.

నిడదవోలు

కొవ్వూరు, పోలవరం తాలూకాలలోని యాదవుల ద్వితీయ మహాజనసభ యిక్కడ బొడ్డు కృష్ణమూర్తిగారి అధ్యక్షతను యిటీవల జరిగింది. కార్యదర్శి మూగంటి వరదరాజాగారు నివేదిక సమర్పించారు. కొవ్వూరు నియోజకవర్గమునకు కాంగ్రెసు అభ్యర్థులగు శ్రీ అల్లూరి బాపిరాజు, పంబూరి శ్రీనివాసరావుగార్లకున్ను, పార్లమెంటుకు పెనుకబడ్డజాతుల తరఫున నిలబడ్డబుద్ధిరంగనాయకులు గారికి ఒక వోటున్ను రెండవ వోటు కాంగ్రెసు అభ్యర్థి సిద్ధాబత్తుల ప్రకాశరావు గారికి నిన్నియిచ్చుటకు తీర్మానించారు.

పట్టపగలు అప్పారావుగారు సంఘానికి నూతన అధ్యక్షుడుగాను మూగంటి వరదరాజాగారు కార్యదర్శిగను ఎన్నికైనారు.

మిత్రనాటక సమాజమువారు ప్రథమ వార్షికోత్సవము శ్రీ బి వరదరాజులుబ్బారావుగారి అధ్యక్షతను జరిగినది. గ్రామంలోని పుత్రసంతతిలేని యువకులు కలిసి స్థాపించిన యీ సమాజపు అభివృద్ధిని శ్లాఘించు మాటలుపురు పువ్వుశింగారించారు. శ్రీ సుబ్బారావుగారు నాటకశకలియొక్క ప్రాశస్త్యమును గూర్చి ప్రసంగించారు.

రాత్రి 10 గంటలకు పరిత్యాగము అను నాటకము ప్రదర్శించబడెను. వచ్చిన అతిథులకు అల్పాహార విందు సమకూడెను.

అభ్యుదయ సమితి అధ్యర్యాన ఆలపాటి చంద్రయ్యగా రధ్యక్షతను స్వతంత్ర భవనములో జరిగిన బహిరంగ సభలో బి. బి. వరసింహారావు గారు భరత నాట్యమును గురించి భంగిమలను చూపుతూ ఉపన్యసించారు. శ్రీ బసవరాజు సుబ్బారావుగారు నాట్యకళను గూర్చి ఉపన్యసించారు. కార్యదర్శి ఇలపకుర్తి జానకాయణయ్యగారి వందనములతో సభ ముగిసినది. సమితివారు నరసింహారావుగార్కి దుశ్శాలువ బహూకరించారు.

తణుకు

స్థానిక రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యాన పురమందిరంలో జిల్లా సెషన్స్ జడ్జీ పి. గోపాలఅయ్యరు గారి అధ్యక్షతన సభ జరిగినది.

శ్రీమతి శారదాదేవి జీవితవిశేషాలను గురించి, డా॥ బులపాక రామమూర్తి కొండూరి నరసన్న గారలు ఉపన్యసించారు.

ఈ తాలూకా హరిజన క్రైస్తవ మహాజనసభ పంబూరి శ్రీనివాసరావుగారి అధ్యక్షతను యిటీవల జరిగింది. సిద్ధాబత్తుల ప్రకాశరావుగారు సభను ప్రారంభించారు. జి. కృపాలిసింగారు హరిజనులు క్రైస్తవుల సంఘటనను వివరించి, వారుధర్మములు కాంగ్రెసు సంస్థకు ఋణపడియున్నదీ వివరించారు. మాటూరి అప్పారావు ఎమ్. కె. దానంగార్లు హరిజనులు, క్రైస్తవులు, కాంగ్రెసుకే తమ [illegible] బలపరిచేవున్నదని హా[illegible] తాలూకా హరిజన సంఘం స్థాపితమై [illegible] అధ్యక్షులు [illegible]

రూ. లు గ్రంథాలయానికి 25 సెంట్లు భూమి 500 రూ. లు విరాళము గా వసూలు చేయుటకు గ్రామీణ సంక్షేమ ఉద్యోగి (బోటోరట్ల) గారు యేర్పాటు చేశారు.

రేడియో

జనవరి 12 శనివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగువార్త 7-15 మద్రాసు (వి) వరకి 7-30 మద్రాసు (వి) వరకి 8 అంగ్లమువార్త 10-10 నుండి 12-15 వరకు ఇండియా జట్టునకు ఎం. సి. సి. జట్టునకు కాన్పూరులో క్రికెటు వాల్వర పెప్పు సమీక్ష రికార్డు.

మా॥ 1 మద్రాసు (వి) వరకి 1-30 మద్రాసు (వి) వరకి 1-40 హిందీలో వార్త 1-50 తెలుగువార్త 2-30 నుండి 3-15 వరకు క్రికెటు సమీక్ష రికార్డు 4 వరకు బాణీ ఆర్. జాలవరప్పుడి (వి) జీవితయాత్ర జన్మ ప్రసంగం వార్తల గేయం జ్ఞానవసంపార్థన సి సి మా ప్రసంగం పదిశోలోకము 4-30 నుండి 5-10 వరకు క్రికెటు సమీక్ష రికార్డు.

సా॥ 5-30 పాట్యం జానరాజం 5-50 ప్రొఫెసూరు ఎస్ పి. జనాంబ్స వయలిన్ 6-10 పాపికి ప్రసంగము వాతావరణము 6-20 ఉదయ సమీక్షలోపరి గ్రామ ఉత్తరాంధ్ర జానపదం 6-30 గ్రామస్థుల కార్యక్రమం మీమా ఉపయోగకరము సంబంధ మీమా ప్రసంగం కాన్యగానము సంగ్రాంతి రవళ సింగరి లక్ష్మీకాంతం కాబూరి వెంకటేశ్వరరావు విశేషాల ప్రసంగము దరువు వాతావరణము 7 తెలుగువార్త 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఆకస్మిక మూసకము రవళ మృదుగీతి 7-45 గీతమంజరి (వి) 8 పాట్యం జానరాజం 8-30 ప్రొఫెసూర్ ఎస్. పి. జనాంబ్స వయలిన్ 9 అంగ్లమువార్త 9-15 చిత్రవాణి (వి) 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7.30 పి. ఎక్స్. నుండి 8 అంగ్లమువార్త.

మా॥ 1 మహిళామండలి తెలుగుతల్లి జాతీయ గీతము సంస్కృత కళా నాయికలు మొలతి వద్దూరి ప్రసంగం కె. పంచాపతి శాస్త్రసంగీతం వసంతపాట పల్లవారంగంలో 1-30 గీతమంజరి (వి) వేదవతారి, జానమ్మ, తమూదేవి 1.40 హిందీలో వార్త 1-50 ఫిలిం సంగీతం (వి) పి. ఎ. పెరియనాయకి బి. ఆయమ్మ 2-10 (వి) వరకి 2-15 నాగపూడి శంకరన్ 2-45 గానసుధారి (వి) 4 (వి) వరకి.

సా॥ 5-30 ఎం. వెంకటరామన్, ఎం. శ్రీనివాసన్ వీణ 6 అంగ్లమువార్త 6-10 స్థానిక ప్రసకనలు వాతావరణము 6-20 ఎస్. వంజరం 7 ఫిలిం సంగీతం (వి) లైలామజ్నూ, మహల్, ఆవోర్ రంగన్ 7-30 తమిళ సమస్యపై విమర్శ 7-45 ఎం. కె. జ్యాగరాజభాగవతార్ 9 అంగ్లమువార్త 9.15 అంగ్లమున ప్రసంగం 9-30 (వి) వరకి 10 పాశ్చాత్య సంగీతం (వి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగువార్త 7-15 ఉదయగానము (వి) క్యామల అనంతలక్ష్మి కళకోవిల సుందరి తంబి 7-30 బాలానందం విద్యాహీన వ్యాపకపాటేశ్వరి రారందోయ్‌పాట అక్కయ్య కబుర్లు భోగిలకు నాటక సంగ్రాంతి పాటలు. కళకలా. కబుర్లు రాజమండ్రి 8 (ఎ) వరకి.

మా॥ 1 గీతమాలిక (వి) 1-30 అంగ్లమువార్త 1-40 ఫిలిం సంగీతం (వి) 1-50 తెలుగువార్త 2 వేణువు నిలయ విద్యాసంగీతం 2.15 పిల్లల కార్యక్రమం తమిళమున 4 అంగ్లమున పిల్లల

కృష్ణాజిల్లాలో కాంగ్రెస్ ఎన్నికలప్రచారం

"ఒకలక్ష్యం, అలక్ష్యసాధనకు తగ్గ కార్యవిధానం గల పార్టీనే ఎన్నుకోండి"

గుడివాడ

ఈ నియోజకవర్గంలోని గన్నవరం లో యీ రేప ఆయాబితుల సీతారామస్వామిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభకు 2500 మంది ప్రజలు హాజరయ్యారు. కుదరవల్లి విశ్వేశ్వరరావుగారు (గన్నవరం తాలూకా కాంగ్రెసు సహాయ కార్యదర్శి) ప్రసంగిస్తూ దేశంలో ఏర్పడ్డ ఆహారకొరత తీర్చడానికి కాంగ్రెసు ప్రాజెక్టులను నిర్మిస్తూ, విదేశాలనుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేస్తూ, దేశంలోవున్న ధాన్యాన్ని అందరికీ పంపిణీ చేస్తూ పరిష్కరించ బూనుకుంటే, కమ్యూనిస్టుపార్టీ ఆహార ధాన్యాలను నాశనం చేస్తూ, రైళ్లు పడగొడుతూ, డెల్టా ప్రాంతములో మిసలు ఆహారాన్ని కరువు ప్రాంతాలకు చేరవేయకుండ అడ్డుపడుతూ, లోటు ప్రాంతాలలో ప్రజలకు ప్రభుత్వం ఆహారమివ్వజాలక పోయిందని చెప్పగొడుతూ దేశమంతటికీ సంబంధించిన ఆహారసమస్యను సంకుచితి గాజకీయపరిధిలో బంధించి, దాన్ని మరీ విషమింపజేసిందన్నారు. "కంట్రోళ్లను క్రమంగా తీసివేస్తామని చెప్పేరంగారిగారి విధానాన్నిగూర్చి ప్రస్తావిస్తూ తిరిగినంతధైర్యం వుంటే కంట్రోళ్లు పెట్టి ప్రజలలో అసంతృప్తిని కొని తెచ్చుకోవడం కాంగ్రెసు వుద్దేశ్యం కాదని కిరసనాయిల్ రేషనింగ్ ను యెత్తివేయడమే యిందుకు తార్కాణమని అన్నారు. కాంగ్రెసు ఆహారపదార్థాల రేషనింగ్ను అనివార్యమైనదిగానే స్వీకరించిందన్నారు. సభలో అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

కొడాలి ఆంజనేయులు గారు ప్రసంగిస్తూ చల్లపల్లి యాసేటులో జమీందారీ రైతు తిగాదాలలో రైతులతరఫున పీతామహులక్ష్మమ్మగారు యేలా సేవచేసిది వివరించారు. ప్రకాశగారు బోసస్ యిచ్చారుగదా తిరువాతి కాంగ్రెసు ప్రభుత్వి యెదుకివ్వలేదనే ప్రశ్నకు సమాధాన యిస్తూ తాను దిగిపోయేయిదు ప్రకాశి గారి బోసస్ యివ్వమని ప్రకటి చారని అది చాలా ఆరిక చిక్కులకు దారితీస్తుందన్నారు శ్రీమతి చల్లభ నేని పీతామహులక్ష్మమ్మ (అధ్యరిని) ప్రసంగిస్తూ స్త్రీలకు కుటుంబములో ఆరక

[redacted]

లలో దేశపుటభివృద్ధి [illegible] భావిలో చేయనున్నవి ప్రణాళికలనుగురించి వివరించారు. కాంగ్రెసుకే ఓట్లు యివ్వమని, యితర పార్టీలు చేయుచున్న అసత్య ప్రచారములకు మోసపోవద్దని ఓటర్లను హెచ్చరించారు సభానంతరం బుర్రకథ చెప్పబడింది

నూజివీడు

అన్నవరం, సీతారాంపురం, రమణక్కపేట, చక్కపల్లి, ఎల్లాపుర బలివె, బొమ్మలూరువగైరా గ్రామములు తూర్పు కృష్ణాజిల్లా రైతుకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, జిల్లాబోర్డు మెంబరు పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి, కలగర సత్యనారాయణ, అట్లూరి గోపాలరావుగార్లు పర్యటించి సభలు సమావేశములు జరిపి కాంగ్రెసుపార్టీ అభ్యర్థులు దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారికి (పార్లమెంటు) మేకా రంగాయప్పారావుగారికి (స్టేటుయెంబ్లీ) వోట్లు యిచ్చి కాంగ్రెసు విజయానికి తోడ్పడవలసిందిగా ప్రజలను ప్రబోధించారు.

బొమ్ములూరు

ఈ 4-వ నూజివీడు నియోజకవర్గం బొమ్ములూరులో కాంగ్రెసువారి ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. ఆలపాటి లక్ష్మయ్యగారు (పశ్చిమకృష్ణా కాంగ్రెసు సభ్యులు) ఉపన్యసిస్తూ ఓటర్ల కర్తవ్యంగురించి ప్రబోధించిరి. తిరువారి నాగభైరవ కనకలింగేశ్వర భాగవతార్ గారు "సేతాజీ విజృంభిణ" అనుకథను హరికథరూపంగా చెప్పారు.

కానుమోలు

ఈ 5-వ కానుమోలు కాంగ్రెసువారి ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. మేకా రంగయ్యప్పారావుగారు అధ్యక్షతి వహించారు. నూకల వీరరాఘవయ్యగారు మాట్లాడుతూ గత 1946 ఎన్నికలలో కాంగ్రెసు ప్రజలకు గావించిన వాగ్దానాలను జ్ఞప్తికి తెచ్చారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం, జమీందారీ రద్దు, అస్పృశ్యత నివారణ, మద్యనిషేధం, ఈ నాలుగు వాగ్దానాలను కాంగ్రెసు సాధించగలిగినదని చెప్పి, యిప్పుడు కాంగ్రెస్ చేసే వాగ్దానాలను నెరవేర్చటంకోసం కాంగ్రెసుకే తిరిగి వోటుచేయాలని కోరారు. శ్రీ రంగాచార్యులు, పి. వెంకటేశ్వరరావుగార్లు కూడా ప్రసంగించారు. పార్లమెంటు కాంగ్రెసు అభ్యర్థి దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు అప్పుడే వచ్చి, బడలికతో ఉండికూడ సభలో ప్రసంగించారు. తరువాతి నాగభైరవగారు "సేతాజీ విజృంభిణ" దివ్యచరిత్రను హరికథగా

[redacted]

గొల్లపూడి

బాగర్లమూడి వెంకట్రాయుయ్య, గెడా రఘునాయకులు, ఈ నియోజకవర్గ కాంగ్రెసుఅభ్యర్థి అల్లూరి బాపినీడు గార్లు మన్యంప్రాంతంలో ఉన్న దొరసూనిడి, ముప్పవరాపి గూడెం నగయిరా, కోయగ్రామాలలో గొప్ప బహిరంగసభలు జరిపారు. ప్రస్తుతం ఓటర్లకర్తవ్యాన్ని గురించి హెచ్చరిస్తూ కాంగ్రెసు వెనుకబడిన మన్యంప్రాంతీయులను గురించి ఏవిధంగా శ్రద్ధతో వారిఅభివృద్ధికై పనిచేస్తున్నదో వివరించారు. కాంగ్రెసు వారు ప్రభుత్వంలోకి రాగానే కోయభూములు ఏవిధంగానూ, మరి ఇతరులెవరికి అన్యాక్రాంతం కాకూడదనే ప్రత్యేక బిలును చేసిన విషయాన్ని విపులీకరించారు. కోయప్రజలపై మన్యంపాన నిషేధంకూడ అమలుపరచక ప్రత్యేకించిన విషయాన్ని చెపుతూ మన్యంప్రజలు కాంగ్రెసుకే ఓటుచేసి వారి సర్వస్వాన్ని వారు నెరవేర్చుకోవాలని చెప్పారు.

ప్రజలు యావన్మంది పరమానందంతో ఉపన్యాసాలువిని మేమంతా తప్పక కాంగ్రెస్ కే బలపరచి, పోడెద్దుల పెట్టెలలో నే మావోట్లు వేస్తామని ఏకకంఠంతో వాగ్దానాలు చేశారు.

నల్లజర్ల జాతీయసేవా బుర్రకథ దళంవారు గంటకొదొర ఆనే బుర్రకథలు వినిపించారు.

తాడేపల్లిగూడెం

నియోజకవర్గంలో కాంగ్రెసుఅభ్యర్థియైన చింతలపాటి సీతారామచంద్రప్రసాద్ మూర్తిగారి పర్యటనకి కృష్ణమూర్తి, పట్టి బంగారయ్య కొండం కృష్ణంరాజు కొండ గారకిరాజు దత్తా పరామరాజు గార్లు కలపి గుండు గొలను శివారు బోగాపురం, గుండెగొలను చివ కూలపల్లిలో కాంగ్రెసు సభలు జరిపి, కాంగ్రెసు గత అయిదు సంవత్సరాల పరిపాలనలో చేసిన ప్రజా సేవను వివరించారు. నల్లజర్లలో సభ టెంటు జరిపి కాంగ్రెసు ప్రభుత్వము వారి పంచవర్ష ప్రణాళిక గురించి ముచ్చటించారు. శ్రీ కృష్ణమూర్తిగారు రాజు గారు బీదలకు చేసిన దొబచర్లలో కాంగ్రెసు ప్రచారసభ ముగిసిన మీదట నెహ్రూ దర్శం వారిచేత బుర్రకథ చెప్పించారు. పుల్లలపాడు, పోతవరం, పంగడిగూడెం, గొలగూడెం, తిమ్మాపురం, తిరుమలెంపాలెం వగైరా గ్రామములలో కూడా సభలు జరిపి ప్రజలు కాంగ్రెసుకే ఎందుకు ఓటు చేయాలో వివరించి చెప్పారు.

నరసాపురం

ఈ నియోజక వర్గములో కాంగ్రెసు అభ్యర్థులైన అల్లూరి సత్యనారాయణరాజు, బాపరి పెరుమాళ్ళుగార్లు యార్రాత్రి బి. నరసింహమూర్తిగారి అధ్యక్షతను యిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. దేశానికి కాంగ్రెసు ప్రభుత్వము చేసిన సేవను వివరించిన మీదట తాలూకాలోని ముదునూరు కాల్వ త్రవ్వ గురించి కోడ్లు గురించి, తాము వివిధముగా పని చేసి [illegible] వృద్ధి [illegible] పచ్చివాది సత్యనారాయణ రాజుగారు తెలియజేశారు. చాలా కాలము కమ్యూనిస్టుపార్టీ వర్కరుగా పనిచేసి జైలుకి వెళ్ళిన పరకాల శేషావతారం గారు కాంగ్రెసు పార్టీలో చేరి తమ సదభిప్రాయాలను ప్రజలకు వెల్లడిచేశారు. అగ్యాతుని తుదిపలుకుతో సభముగిసింది.

మంగళగిరి

ఈ పట్టణంలో తులా బందుల వాగీశ్వరరావు, మేకాబోటి రెడ్డి, దేవిగండ్ల నరసింహస్వామి, కొట్టు అంబయ్య, బి. జానీ, అల్లం సాహెబు, పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కాళంగి వెంకటరత్నం, రంగనాథం మరి కొంతమంది ప్రముఖులు పట్టణములో యింటింటికివెళ్ళి ఓటర్లను కలుసుకొని కాంగ్రెసు ప్రతినిధులకు ఎందుకు ఓటు యివ్వవలయునో వివరిస్తున్నారు. ముక్కోటి వీరాదేశ సందర్భంలో కాంగ్రెసు, కమ్యూనిస్టు కృషికార్ లోక్ పార్టీ కె. యం. పి. యిద్దరు స్వతంత్రుల తిరపున యీరోజు, కార్ల మీద మూరగ్రామ యంత్రములు అమర్చి నినాదములు చేశారు. చాలా బాలంటీర్లు జండాలు పుచ్చుకొని పూరేగింపులు జరిపారు.

కాంగ్రెసునే బలపరుచు పెదకూర పాడుఫిర్కా ఓటర్ల నిర్ణయం

మంగళగిరి, జనవరి 8: పెదకూరపాడు ఫిర్కా ఓటర్ల సభ కాకాపాడులో యంపా పుల్లయ్యగారి అధ్యక్షతను జరిగింది. నుల్లాడి, అమరావతి, తిమ్మవరం, బలుసుపాడు, లింగాపురం, బయ్యవరం, తుర్కూరు, తుమ్మగోడు వగైరా గ్రామాలలోని ఓటర్లు హాజరైనారు. మల్లెల నరసయ్య నాయుడు, ఎం. చలమయ్య, జి. అజరెడ్డి, జి. రామకోటిరెడ్డి, సి. హెచ్. రాఘవరెడ్డి, గంపా రామిరెడ్డి, లోకనాథంగార్లు కాంగ్రెసు సిద్ధాంతాల ప్రాశస్త్యాన్ని వివరించారు. సభవారు తమ ఓట్లను కాంగ్రెసు అభ్యర్థులకే యీయాలని నిర్ణయిస్తూ తీర్మానం చేశారు. (స్వ. వి.)

ధర్మవరం

ధర్మవరము, జనవరి 8: ఇక్కడ అసెంబ్లీకిపార్లమెంటుకుఎన్నికలు యీ 12 న జరుగనున్నాయి. ఇంకా నాల్గు రోజులే ఉన్నది. అభ్యర్థుల ప్రచారతీవ్రత హెచ్చింది. అసెంబ్లీకి ముగ్గురు అభ్యర్థులు జి. వెంకటరెడ్డి, కాంగ్రెసు కె. శ్రీనివాసులు (ప్రజాపార్టీ) జ్యోతి గోవిందు (స్వతంత్రి) పార్లమెంటుకు కె. సుబ్బారావు (కాంగ్రెసు) కె.ఎస్. జరిపి చెప్పారు. స్వ. వి.

విద్యావిధాన సంస్కరణ

హిందూపురం నియోజకవర్గంలో అభ్యర్థుల ప్రసంగం

హిందూపురం, జనవరి 8: ప్రస్తుత విద్యావిషయాలపై తమ తమ అభిప్రాయాలేమిటో వివరించవలసినదిగా అసెంబ్లీకి నిలబడియున్న అభ్యర్థులు అర్థిస్తూ, ఆదివారంనాడు హిందూపురం విద్యార్థి పిడిరేచనువారు ఒక బహిరంగసభ నేర్పాటుచేశారు. సభకు శ్రీ కె. సి. మణిగారు అధ్యక్షతి వహించారు. ఆ అసెంబ్లీకి పోటీచేస్తున్న అభ్యర్థులలో, తాలూకా వోటర్ల పార్టీ అభ్యర్థి అయిన శ్రీ కె. వి. శేషగిరిరావుగారు తప్ప మరెవ్వరూ కారణాంతరములచే సభకు రాలేదు. శ్రీ శేషగిరిరావుగారు నేటి విద్యావిధానములోని లోపములను వివరించి, వాటిని సరిదిద్దు విధానములను కూడ తెలియపర్చారు. హిందూపురంలో ఒక కళాశాలను స్థాపించవలసిన ఆవశ్యకతనుగురించి సభాధ్యక్షులు కె. సి. మణిగారు చెప్పారు. శివానంద్ గారు కూడ ప్రసంగించారు. ఇచట బాలికల ఉన్నతి పాఠశాలలను స్థాపించుట చాలా ఆవశ్యకమని శ్రీ కె. సి. మణిగారు చెబుతూ వంటనే ఈ విషయంలో ప్రభుత్వం తగు శ్రద్ధ గైకొనవాలని వారు సూచించారు. (స్వ. వి.)

హిందూపురంలో కోయ్య ఓటు పూరేగింపు

హిందూపురం, జనవరి 7: గత శనివారం స్వతంత్రి అభ్యర్థి కట్టా వెంకట శేషయ్యగారి తిరపున ఆయన వోటు పెట్టెపై చిహ్నమైనపంటెసుకలపతో తియారు చేసి, దానిని ఊరేగించారు. ఒంటె మూర్కగల పటములు ధరించిన 36 జట్కా బళ్లు, శెబ్బని స్తరణయంత్రాలతో అమర్చబడిన రెండు కార్లు, ఒక లారీ ప్రచారంలో పాల్గొన్నవి.

ఎన్నికల తేదీ సమీపించుచున్న కొలది, ఎన్నికల సందడి ప్రజ్వరిల్లతూ ఎక్కువవుతుంది. పట్టణ కాంగ్రెసు సంఘ సభ్యులు, కాంగ్రెసు ప్రచారకులు ఇంటింటికి వెళ్లి పార్లమెంటుసీటుకు కాంగ్రెసు అభ్యర్థి అయిన కల్లూరు సుబ్బారావుగారికి అసెంబ్లీ అభ్యర్థి అయిన శ్రీ శివశంకర రెడ్డి గారికి ఓటిచ్చి కాంగ్రెసును గెలిపించాలని కోరుతున్నారు. [స్వ. వి.]

తెనాలికి ప్రకాశం పంతులు గారి రాక

తెనాలి, జనవరి 6: నిన్న మధ్యాహ్నం టంగుటూరి ప్రకాశం పంతులు గారు గుంటూరి నుంచి యిక్కడికి వచ్చారు. వీరివెంట నడింపల్లి వెంకటలక్ష్మీనరశింహ్మరావు గారున్నారు. లాలాలజపతి రాయిక్లబ్బు ఆవరణలో బ్రహ్మాండం నరశింహ్మంగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. తెనాలి పీడరు సుమూస్తాల సంఘం తిరపున అగ్యాతులు ఆలూరి చలపతిరావుగారు 82 రు. లు ఖద్దరు వస్త్రాలు పంతులుగార్కి [illegible] 15-16 [illegible] లోని కార్మికులు 116-0-0లు సమర్పించారు. ప్రకాశంగారు ఉపన్యసిస్తు ఎవరికి వోటిస్తారో అని తెలుసుకొని పోవడానికి వచ్చామన్నారు. కాంగ్రెసు మంత్రులను విమర్శించి, కృషికార్ లోక్ పార్టీని విమర్శించి తమ పార్టీ అభ్యర్థి అయిన పుట్టా రాఘవయ్యగారినే బలపరచమని ప్రజలను కోరారు. ఇక్కడ నుండి ప్రకాశంగారు మందూరువెళ్ళారు. (స్వ వి.)

రేపల్లెలో ప్రకాశంగారి ప్రచారం

రేపల్లె, జనవరి 8: కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీనాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులుగారు భట్టిప్రోలు, పేటేరు గ్రామములలో పర్యటించి యిక్కడకు వచ్చారు. నడింపల్లి నరసింహారావుగారి అగ్యక్షతను నెహ్రూచౌక్ వద్ద జరిగిన బహిరంగ సభలో పుష్పవర్షిస్తూ తాము ఈ నాడు మంత్రులపై తెచ్చిన అభియోగాలను యీనాడు ప్రజలు నిచారిస్తారని అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించే తమ పార్టీకే ఓటిమ్మని ప్రజలనుకోరారు. (స్వ వి.)

కడపలో ప్రజాపార్టీ ప్రచారం

కడప, జనవరి 8: గత ఆదివారం పోట్టాఫీసుమైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ యీ జిల్లా ప్రజాపార్టీ కార్యదర్శి ఎన్. శంభురెడ్డిగారు తమ పార్టీనిగూర్చి చెలువడ్డ విమర్శలకు సమాధానాలు యిచ్చారు. పరిపాలనలోకూడా గాంధీగారి తాలేనను అనుసరింపచేయాలని నమ్మిన తమపార్టీవారు అధికారంలో వున్నవారిచేత అట్టిది చేయించలేక తాము పార్టీనుండి వైదొలగారన్నారు. (స్వ. వి.)

రాఘవాచార్యులు (ప్రజాపార్టీ) అసెంబ్లీ అభ్యర్థులలో కాంగ్రెసు ప్రజాపార్టీవారు పల్లె పల్లెలకు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేస్తున్నారు. నిన్న పంతగోజు అందులో నూరు క్రాంతి పండుగ పంతపల్లెలవారు గుంపులు గుంపులుగా వచ్చారు. వారికి ప్రబోధము కలిగించటానికి 8 ఎద్దుల జతలు పూన్చిన బండిపై గాంధి నెహ్రూ పటములుంచి స్వచ్ఛంద సేవకులు బారులుతీరి పదునూరేగింపు నడిపారు. ప్రజాపార్టీ వారు 2 కార్లు 1 వాక్ టెక్ బండిపై గుడిసెను వేసి అందులో ప్రకాశము పంతులుగారిపటముంచి పూలదండలతో వలంకరించి, మంగళవాద్యములతో పట్టణమంతా ఊరేగించారు. బాణసంచా గూడ కాల్చారు. నిన్న ఎమ్మెల్యే నూరు సోమన్నగారు కాంగ్రెసుకే ఓట్లు నిమ్మని సభ జరిపి చెప్పారు. స్వ. వి.

ఎన్నికల వింతలు

అభ్యర్థులందరికీ ఓటు పంచిపెట్టగోరిన వృద్ధుడు

కలకత్తా, జనవరి 8: పార్లమెంటుకు పోటీ చేస్తున్న ఏడుగురు అభ్యర్థులలో ఎవరికట్టకొని పక్షపాతం లేకుండా అందరికీ తన ఓటు సమానంగా పంచి ఇవ్వగోరిన వృద్ధుడి ప్రయత్నం సఫలం కాలేదు. మిడ్నాపూర్ నియోజక వర్గంలోని పటాస్ పూరులో ఈ వింత సంఘటన జరిగింది. పోలింగు బూత్ లో ప్రవేశించిన ఒక వృద్ధుడు ఎంత సేపటికీ బయటికి రాలేదట. ఎందువల్ల అంత ఆలస్య మాయన్నదో తెలుసుకోవడానికై పోలింగు అధికారు తన వద్దకెళ్లారు. "బాలట్ కాగితాలు చింపడానికి ఆలస్య మాయెం" దని ఆ వృద్ధుడు లోపలి నుంచి సమాధానం చెప్పారు. పోలింగు అధికారు లోనికి పరుగెత్తుకుని వెళ్లారు. ఆపరికి ఆవృద్ధ మహాశయుడు బాలట్ కాగితాలు చించడం ముగించి, ఆ ముక్కలను భద్రంగా ఒక్కొక్క పెట్టెలో పడవేయడానికి ప్రయత్నిస్తున్నారు. అది ద్విసభ్య నియోజకవర్గం ఆ వృద్ధుని ఓటు రద్దుచేశారు.

భార్యాభర్తలతగవులూటు ఒక అభ్యర్థికి ఇష్టదాయకంగా పరిణమించిన సంఘటన మాభా నియోజకవర్గంలో జరిగినది. మాభాలో తీరా పోలింగ్ బూత్ వద్దకు వచ్చిన తరువాత "ఘనా అభ్యర్థికే" ఓటుఇమ్మని భర్త భార్యను శాసించాడు. ఆమె వసీమరా విన వలదు.

తత్ఫలితంగా ఆ ఇరువురికి జగడం ప్రారంభమైంది. ప్రజలందరూ వినోదం చూస్తున్నారు. చివరికి తమతగాదా ఎంతకీ తెగకపోవటంతో ఆ ఇరువురు ఓటు వేయకుండానే తిరిగి వెళ్ళిపోయారు.

దక్షిణ భారతి దేశంలోని తొండముత్తూరు నియోకవర్గంలో మరొక వింత సంఘటన జరిగినది. బాలట్ కాగితాలంటే కరెన్సీ నోటు అనుకుందో, మరేమో తెలియదు గాని నడివయస్సులో ఉన్న ఒకామె వాటిని భద్రంగా చేతబట్టుకుని ఇంటికి దారి తీసింది. పోలీసులు ఆమెనటకాయించి కొలది సేపు నిర్బంధంలో ఉంచి తరువాతి విడిచి పెట్టారు.

పోలింగు బూతులో ఓటరు ఏడ్పు

విశాఖపట్టణం జనవరి 9: పారవ నియోకవర్గం పెద్ద ముషిడివాడ పోలింగ్ కేంద్రానికి చెందిన మంత్రి పాలెం గ్రామస్తు డొకడు తన ఓటు వేయడానికి పోలింగు బూతులో ప్రవేశించాడు. కాని ఆ బూతులో తొమ్మిది బాలెట్ పెట్టెలు చూచి గంద్రగోళపడి ఎడ్వప్రారంభించాడు. ఏ పెట్టెలోనూ ఓటు వేయడానికి ఒప్పుకోక, బాలెట్ కాగితాలు పోలింగు అధికారుకు యిచ్చి [illegible] (స్వ. వి.)

[redacted]

[illegible] యం, పారవ నియోజకవర్గం నుంచి స్వతంత్రంగా పోటీచేస్తున్న జి. జగన్నాథరాజు ప్రసిడెంగ్ అధికారుకు ఫిర్యాదు చేశారు.

నగరంలో సోషలిస్టుపార్టీ ప్రచారం

మద్రాసు, జనవరి 10: "పూర్వపు సిద్ధాంతాలనుపట్టుకు వేళ్ళాడుతూండే కాంగ్రెసుకన్న, అరాచకాన్ని కోరే కమ్యూనిస్టులకన్న సమరసమైన మధ్యేమార్గాన్ని అవలంబించే సోషలిస్టు అభ్యర్థులకు ఓటు చేసి సోషలిస్టుపార్టీని నెగ్గించాలి" అని తిరువళిక్కేణి నియోజక వర్గంనుంచి సోషలిస్టు అభ్యర్థి అయిన కె. జగదీశయ్యగారు లక్ష్మీపురం యువజనసమితిలో మాట్లాడుతూ చెప్పారు. పార్లమెంటుకు చెన్నపట్టణంనుంచి సోషలిస్టు అభ్యర్థిఅయిన టి. ఎస్. రామానుజంగారు సభాధ్యక్షత వహించారు.

రామానుజంగారు గాంధీగారు చెప్పిన సర్వోదయసిద్ధాంతాలే సోషలిస్టుల మతమనీ, కాంగ్రెసువారు వాటిని అమలుపరిస్తే తాము సోషలిస్టుపార్టీని ఎత్తివెయ్యగలమన్నారు. తమను కాదన సభికు దొన్నుకుంటే పేదవారి పాక్కులనిమిత్తమూ, తక్కువ జీతాలు పుచ్చుకొని బాధపడేచిన్న ఉద్యోగుల కోసమూ పోటుపడగలమనీ జగదీశయ్యగారు అన్నారు.

మిన్న రాత్రి పాలి మాంబళంలో జగదీశయ్యగారు మాట్లాడుతూ మైలాపూరు నియోజకవర్గం నుంచి సోషలిస్టు అభ్యర్థిఅయిన యం. యస్. అప్పారావుగారికి, పార్లమెంటు సోషలిస్టు అభ్యర్థిఅయిన రామానుజంగారికి వెట్టుగుర్తుగా గల పెట్టెలో ఓట్లు వెయ్యాలని కోరారు.

ప్రజాపార్టీ ఎన్నికల ప్రచారసభ

"గత ఐదేళ్ళుగా మన రాష్ట్రంలో అన్నవస్త్రాలకరువు కారణమైనదిగు మంత్రులు నేగాక మిగతా మంత్రులందరినీ ఓడించినజాతే ప్రజల కష్టాలకు విమోచన కల్గుతుంది" అని టంగుటూరి ప్రకాశం పంతులుగారు కొండితోపులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు. తాడేపలి శంకరశాస్త్రిగారు సభకు అధ్యక్షతి వహించారు. నాగేంద్రుడు, ఎం. లక్ష్మీపతి మున్నగువారు గుడిసెపెట్టెలో ఓటు వేసి ప్రజాపార్టీ అభ్యర్థులను నెగ్గించాలనీ, హార్కరు నియోజక వర్గంలో ప్రకాశంగారి విజయం వల్ల ప్రజాస్వామ్య విజయం కాగలదనీ చెప్పారు.

వయోజన వోటింగ్ పద్ధతి

వి. గోపాలరెడ్డిగారి అభిప్రాయం

మద్రాసు, జనవరి 10: "దేశంలో అధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులై నప్పుడు వయోజను లందరికీ వోటు హక్కు ఇవ్వడం సందర్భశుద్ధిలేనిపని. గుర్తులనుపట్టి వోటు వెయ్యాలని మనం పెట్టుకున్న ఏర్పాటు అధిక సంఖ్యాక ప్రజల్లో ఉన్న అజ్ఞానానికి గుర్తు. విద్యావిషయకంగా మనం రెండో వెనకపడి ఉన్నామనడానికి ఇదినిదర్శకరమైన వ్యాఖ్య" అని మద్రాసు ప్రభుత్వ ఆర్థికశాఖామాత్యులు శ్రీ వి. గోపాలరెడ్డిగారు నిన్న పాయంత్రం పైదాసేట ఉపాధ్యాయుల కళాశాలలో బాలవాడి వార్షిక విద్యాప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. సదర్శనగారు సభకు హాజరయ్యారు. విద్యాశాఖా డైరెక్టరు డి. ఎస్. రెడ్డిగారు స్వాగతమిచ్చారు. టి. కె. పంతాలవృద్ధవాయుడు (డిప్టీ డైరెక్టరు) సందేశాలు పదివారు.

గోపాలరెడ్డిగారు ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఇల్లా చెప్పారు:-"విద్యాభ్యాసం చేస్తున్న మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంది. ప్రజలు చాలామంది అజ్ఞానాంధకారంలో ఉండేగా మన దేశం ఆర్థికంగా ముందంజ వేయజాలదు. అందువల్ల నిరక్షరాస్యతను నిర్మూలించడానికి మనం ప్రయత్నించవలెను ఉద్యమాన్ని చేపడియ్యాలి. వైతన్యం పొయిందజాతికి వైతన్యం కలిగించటంవంటిది మనపని. నాత్మి వైతన్యం మనకు దారి చూపించే తేజఃపుంజం కావాలి."

"వయోజన ఓటింగ్ ప్రవేశపెట్టడంవల్ల దేశంయొక్క రాజకీయ ఆర్థిక పథాలపై పెద్దయుద్ధ సన్నాహాలు. ఇప్పుడిప్పుడే దాని పద్ధతనం మనకుతెలుతోంది. దానివల్ల వచ్చే సూత్మవాతావరణానికి మనం సన్నద్ధంకావాలి. ముందు పత్వర, తీవ్రపరిణామాలు కలుగనున్నవి. కొలానుసుణంగా మనచర్యలను మార్చుకోవాలి. విద్యాశాఖా నూతన వాతావరణానికి తిగివట్టువర్తిస్తేగాని ప్రయోజనం లేదు.

"నిరక్షరాస్యతను త్వరలో నే నిర్మూలించి ఈ గుర్తుల ఎన్నికలను మానుచేసి ఇతర దేశాలమాదిరి బాలెట్ పేపర్లవల్ల ఎన్నికలు జరపాలి. ఇందుకు విద్యావ్యాప్తికావాలి. దానికి ధనం కావాలి. విద్యార్థులకు చేసే బోధ పూర్తిగా ప్రయోజనకరంగాఉండాలి. ఇట్టి ప్రదర్శనాలవల్ల ఎంతో ఉపయోగం ఉంది."

తిరుచానూరు పంచాయితీ బోర్డు

తిరుమల దేవస్థానానికి అప్పగించుటకు సభ్యుల నిరాకరణ

తిరుపతి, జనవరి 7: తిరుమలపంచాయితీ బోర్డును ఏర్పాటుచేసే నిమిత్తం ప్రాదేశికసంస్థల, మున్సిపల్ కాన్సిళ్ళ ఇన్స్పెక్టరు టి. ప్రభాకరరావు నాయుడుగారు యిరోజల యినటికి వచ్చారు. ఆ సందర్భంలో ప్రభాకరరావు నాయుడుగారు తిరుచానూరు పంచాయితీబోర్డు సభ్యులను కలుసుకొని, తిరుచానూరు పంచాయితీబోర్డును, తిరుమలతిరుపతి దేవస్థానం పరిపాలన క్రిందకు తెచ్చేవిషయం గురించి వారితో చర్చించారు. తిరుమలలో మాదిరిగా తిరుచానూరులో గూడా రోడ్లమరమ్మతు, నీటిసరఫరా అభివృద్ధికి, ఆరోగ్యవసతులను కూడుచేయడానికి, విశేషద్రవ్యం వ్యయపరచగల సత్తువ దేవస్థానానికి ఉన్నదని, కాబట్టి పంచాయితీబోర్డును దేవస్థానం పరిపాలనక్రిందకు తేవడం సముచితమని, పబ్లిక్ హెల్త్ అసిస్టెంటు డైరెక్టర్ గారు శిఫార్సు చేసివున్నారు. అయితే, తమ పంచాయితీ బోర్డును దేవస్థానానికి అప్పగించడానికి అసమ్మతి తెలుపుతూ, మద్రాసుకార్పొరేషనుకు చేర్చాలని, తిరుచానూరు పంచాయితీ బోర్డువారు లోగడ ఒకతీర్మానం చేశారు.

తిరుచానూరు పంచాయితీ బోర్డు వస్తుతః బీదదిగానదని అయితే, యాత్రికుల పన్నును క్రమంగా పంచక, తిరుచానూరుకు రావలసిన వాటాయిచ్చక పోవడంవల్ల బీదదిలా కన్పిస్తున్నదని, బోర్డు అధ్యక్షుడు మునికృష్ణపిళ్లగారు ప్రభాకరరావు నాయుడుగారికి చెప్పారు.

ఉత్సవాల సందర్భంలో ప్రత్యేకంగా ఆరోగ్య పదుసాయాలు చూడడానికి యేర్పాటు చేసిన సిబ్బందికియివడెబ్బు యివ్వడానికి నిరాకరిస్తున్నారనీ, యీ విషయమై ప్రభుత్వానికి చెప్పకోవ్వా ఫలితమేమీ లేదని బోర్డు సభ్యులు వి. అవంతారావారి ప్రభాకరరావు నాయుడుగారికి చెప్పారు. తిరుమల, తిరుచానూరు, రేణిగుంట పంచాయితీ బోర్డులతో ఒక కుంటోన్మెంటు నుయేర్పాటుచేయవన్నది అలా చేసినట్లయితే, యేసమస్య ఉండదనికూడా యీయన సూచించారు.

మొత్తంమీద పంచాయితీ బోర్డు సభ్యులు, తమ పంచాయితీబోర్డును దేవస్థానానికి అప్పగించుటకు అంగీకరించలేదు. [స్వ. వి.]

కుంకుమ...

సౌభాగ్య చిహ్నము, ఒక ప్రార్థన

వివాహిత భారతీయులు నొసటిపై కుంకుమ తిలకము ధరించుకొనుట ఒక ఆచారము—దాంపత్య జీవిత సౌభాగ్యమనకు ఇది ఒక చిహ్నము; ఎల్లప్పుడు లేమి లేకుండునట్లు రక్షణ, భద్రత కొరకు ఒక ప్రార్థనగా కూడ భావించవచ్చుచున్నది.

కాని, ప్రార్థనవల్లనే మాత్రమే ప్రయోజనము లేదు. దీనికి తోడు కృషి కూడ ఉండవలెనని అధునిక మానవునికి తెలియును—భీమా రక్షణ, భద్రతను యిచ్చును—జీవిత అవిశ్చయములను లోనుకాకుండ అది ధైర్యపరచి, తన జీవితమును భీమా చేయుటవల్ల ప్రతి మానవుడు తన భార్యా పిల్లల భావితిని ఏర్పాటు చేయగలుగుట—తన అస్తిని భీమా చేయుటవల్ల, తనకు తన ప్రేమాస్పదులకు కూడ పూర్తి రక్షణ పొందగల్గుచున్నాడు. భీమా చేయుట అతని కర్తవ్యమును, అతని హక్కు.

ది న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

సుభాష్ చంద్రబోస్ రోడ్డు, బొంబాయి

భారత దేశములోనెల్ల వివిధ అంశములుగల మిక్స్చరు పెద్ద భీమా సంస్థ



విమలకలు ఆహారపదార్థములు

టి టి

ఉపయోగించండి

కమ్మనివాసన, గుప్పుమనని, జీర్ణశక్తిని, వృద్ధిచేయును

రషీద్ జంషెడ్ & కంపెనీ.

హెడ్డాఫీసు - బొంబాయి.

బ్రాంచీలు:

మదరాసు-మధుర-కుంభకోణం.

• మీరు మందులకుగాను ఎందుకు డబ్బు ఖర్చుపెట్టెదరు? మీ యింట్లో ఆహారమంతా పైంటిపిక్ T. T. మిస

ఆరోగ్యసూర్య సూత్రములు

మీకు తెలియునా ?

ఆ తీర్థకోశ సంస్థితియను పీనోసు వెల్పును. మీ తీర్థకోశము సరిగా యున్న మీ నాలుక శుభ్రముగానుండి. మీ నోరు తాజాగా నుండును మీ తీర్థకోశము మందముగాయున్న. మీ నాలుక తెల్లగానుండి. పూతపూసి. నోటిలో అరుచ్యముగా యుండును.

అనగా మీరు వెంటనే ఆంధ్రాస్ లివర్ సాల్టు వాడవలెను; ఇది తీర్థకోశమందలి అవయవములను సరి చేసి మలినమును బహిష్కరించి. నోటిని తాజాగా నుంచును.

ఆంధ్రాస్

ఆంధ్రాస్ కొనునని జ్ఞాపకముంచుకొనుడు

K|3R|51

టెండరు నోటీసు

గ్రామ పంచాయితి ఆఫీసు

పరుచూరు.

పరుచూరు గ్రామపంచాయితీకి (బొగులతోలూకో, గుంటూరుజిల్లా) ప్రజింగు పాయింటులు, స్టేషనరీ కణ్ట్రాక్టర్ ఎన్సి రద్దిన్ బండి 1951-52 సకు సప్లయి చేయుటకు సీలు చేసిన టెండర్లు 25—1—1952 తేది సాయంకాలము 5 గంటలు వరకు యీ క్రింది పంపకము చేసినవారిచే పదిరు పంచాయితి ఆఫీసులో తీసుకొనబడును. పనగు తేదు దరిమిలా రాబడు టెండర్లను అంగీకరించబడవు. వివరములకు పంచాయితి ఆఫీసులో ఆఫీసు గంటలలో తెలుసుకొనవచ్చును. టెండరుతో పాటు ఒక్కొక్క అయిటమునకు రు. 25/-లు టెండరు డిపాజిట్టు ఆఫీసులో చెల్లించి రశీదు జతపరచవలయును.

టి. బ్రహ్మానందం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

9-1-52.



పరిపూర్ణదశ సంతరించినాడు గోదరించే కాండ్లా రేవు దృశ్యం.

కాండ్లా ఓడరేవు నిర్మాణము

రూ. 13కోట్లు ఖర్చు: గురువారం పండితనెహ్రూ శంఖుస్థాపన

కాండ్లారేవు, జనవరి 8: బొంబాయికి కరాచీకి మధ్యలో కొచ్చి, సౌరాష్ట్ర, బొంబాయి రాష్ట్ర ఉత్తర ప్రాంతము, రాజస్థాను, పంజాబు, కాశ్మీరు, ఉత్తర ప్రదేశ్ పశ్చిమ ప్రాంతము వీనికన్నింటికి అక్కరకు రాగల కాండ్లా ఓడరేవును పెద్ద నౌకాశ్రయంగా నిర్మించుటకు రూ 13 కోట్లు ఖర్చు అగును. దీని నిర్మాణము 8½ సం॥ పట్టును. దీనికి శంఖుస్థాపన 10-1-52 తేదీన పండిత నెహ్రూగారు చేస్తారు. పాకిస్తాను రాజ్యం ప్రత్యేకంగా ఏర్పడిన తిర్వాత పశ్చిమ కోస్తాలోని కరాచీరేవు పాకిస్తానులో చేరింది. అందువల్ల ఆపశ్చిమకోస్తాలో మరొక పెద్దరేవును నిర్మాణము చేయవలెననే అవసర సంకల్పం కలిగింది. కాండ్లాపద్దనే యీ ఓడరేవును నిర్మించవలెనని నిశ్చయింపబడింది. భారతదేశంలో సాలీనా 2 కోట్ల టన్నుల సరకు సముద్ర మార్గములపై రవాణా అవుతుంది. భారత దేశములోని పెద్ద ఓడరేవు లన్నింటిలో అంతకుమించిన రవాణాలకు అవకాశంలేదు. అంతకు మించిన రవాణాలకు అవకాశం కల్పించవలెనంటే, కొత్త రేవులను నిర్మించవలసియున్నది. 1949 సం॥లో బొంబాయి రేవులో అట్టువంటి అవసర పరిస్థితులు సంభవించాయి. కాండ్లారేవు ద్వారా ఉత్తర ప్రాంతము అవగా 2,70,000 చదరపుమైళ్ళ వైశాల్యం కలిగి 420 లక్షల జనసంఖ్య కలిగిన ప్రాంతము సముద్రవ్యాపార లాభమును పొందగలదు. రైల్వేలమీద సరకులు యీ రేవునుండియు యీ రేవువరకును [illegible] అయ్యే రైల్వేచార్జీల ఆదాయము సాలీనా రూ. 90 లక్షలు ఉంటుంది.

కాండ్లాపద్దసముద్రపుకొయ్య ఒకటిలోనికి చొచ్చుకొనియుంది. దూర సముద్రయానం చేసే పెద్దస్టీమర్లు నిలవడానికి తగినంతలోతు విశాలము ఆ సముద్రకొయ్యలో కలదు. సముద్రపు ఒడ్డుకూడా చాలా నికటంగా ఉంటుంది. నైరృతి వర్షవాయువుల ధాటి యీ ప్రాంతానికి తగులకుండా సురక్షితమైన ప్రదేశం యిది. ఇది సహజ సిద్ధముగా భగవత్కల్పితమైన రేవుగా ఉంది. ఉత్తరోత్తర దీనిని యింకా వృద్ధిచేయడానికి అవకాశాలు ఉన్నాయి. ఈ ఓడరేవును నిర్మించడం పూర్తిఅయితే, లోతు సముద్రమార్గములలో పోయే పెద్దసరకు నావలు నాలుగు నిలవడానికి రేవులు ఉంటాయి. 6 రైలుమార్గాలు ఉంటాయి. సరకులను దింపి ఎక్కించే భారోద్ధరణ యంత్రాలు అత్యంత ఆధునికమైనవి అమర్చబడును. (2) ఓడలనుంచి సరాసరి రేవులలోని, గిడ్డంగులలోనికి సరకులు దింపబడు నిమిత్తము. రేవులలోనే సరకులు కొంతీలు నిర్మింపబడును. (3) రెండంతస్తుల గిడ్డంగులు నాలుగు. రేవు ప్రక్కనే నిర్మింపబడును. (8) సరకుల కొంతీలకు గిడ్డంగులకు మధ్య వంతెనలు నిర్మింపబడును. ఆ విధంగా కొంతీలనుంచి గిడ్డంగులకు సరకు త్వరగా చేర్చబడును (5) చిన్న నావలకోసం ఒక పడవరేవు వంటిది నిర్మింపబడును (6) లంగరు చేసి తాత్కాలికంగా మకాము చేసే నావలకు అయిదు రేవులు ప్రత్యేకంగా ఉంటాయి. (7) కిరసనాయిలు రవాణానావల తాలూకు కిరసనాయిలు దిగుమతి చేసికొనేటందుకు ప్రత్యేకంగా ఒక నూనె దిగుమతిరేవు ఉంటుంది. (8) ప్రయాణికులబోటు లాంచీలలోని ప్రయాణికులు దిగడానికి తేలుతూఉండే రేవుఒకటి ఉంటుంది. (9) చిన్న నావల మరమ్మతులకై మెట్ట పక్కిం మటట్టే తేలుతూఉండే మెట్ట రేవు ఒకటి నిర్మింపబడును (10) రేవులో సరకులను ఆరుబయట నిల్వ చేయడానికి విశాలమైనస్థలం చాలా కేటాయింపుగా ఉంచబడుతుంది. ఈ ఓడరేవు నిర్మాణానికి రూ 12 కోట్ల 95 లక్షలు ఖర్చు అవుతుంది. అందులో రూ 7 కోట్లు ఓడరేవు నిర్మాణానికే అవుతుంది. ఈ ఓడరేవుకు సాలీనా రూ 88,45,000 ఖర్చు నిత్యవిధిగా ఉంటుంది. ఈ రేవువల్ల ఆదాయము రూ 50,12,709 ఉంటుంది. ఈ ఓడరేవు మూలంగా సరకుల రవాణా ప్రారంభదశలో సాలీనా రు. 4,50,000 టన్నుల సాధారణ సరకులున్ను 4,00,000 టన్నుల కిరసనాయిలున్ను ఉండగలదు.

మిత్రరాజ్యాల సైనిక దళాల మార్పుకు కమ్యూనిస్టు సమ్మతి

కొరియాయుద్ధ విరమణ [illegible]

పాన్‌ముంజాన్, జనవరి [illegible] కొరియా యుద్ధవిరమణ సంబంధి పుల్లో మిత్రరాజ్యాల కోరికల్లో ఒకదానికి కమ్యూనిస్టులు అంగీకరించారు. యుద్ధవిరమణ కాలంలో మిత్రరాజ్యాలు తమ సైనికదళాలను ఒక ప్రాంతంనుంచి మరొకచోటికి మార్పు చేసుకొనటానికి (సంఖ్య పెరగని పద్ధతిలో, కమ్యూనిస్టులు అంగీకరించారు.

ఇంతవరకూ ఈ షరతును నిరాకరిస్తున్న కమ్యూనిస్టులు దీనికి అంగీకరిస్తూ నేడొక కొత్త ప్రతిపాదనను చేశారు. అయితే విమానాశ్రయాలను తిరిగీ నిర్మించుకునే అధికారం తమకు ఉండాలన్న షరతునుమాత్రం వారు వదలుకోలేదు. ఆ షరతును తాము వదలుకోనటం అసంభవమని కమ్యూనిస్టు సేనాని జనరల్ కీఫెంగ్ స్పష్టపరిచారు.

కమ్యూనిస్టుల కొత్త ప్రతిపాదన డిసెంబరు 29న మిత్రరాజ్యాలు చేసిన ప్రతిపాదనతో ఒక్క విమానాశ్రయాల నిర్మాణం విషయంలో తప్ప మిగిలిన అన్నిటితోనూ ఏకీభవిస్తున్నది. మిత్రరాజ్య ప్రతినిధి జనరల్ టర్నర్ ఈ విషయమై ప్రస్తావిస్తూ తాము బహుశా కమ్యూనిస్టు ప్రతిపాదనను నిరాకరించవచ్చునని, విమానాశ్రయం నిర్మాణం పట్ల తమ పట్టుఖరీ మారేదిలేదని అన్నారు.

కమ్యూనిస్టులు కొరియాలోని విమానాలను ధ్వంసం చేసినట్లు వదంతులు వ్యాపింపజేసి, వాటిని నెపంగా పెట్టుకుని సంప్రదింపులు భగ్నమయేట్లు చేయాలని అమెరికనులు ప్రయత్నిస్తున్నారని న్యూచైనా వార్తా సంస్థ నేడు ఆరోపించింది.

కొనామీద మిత్రరాజ్యాల విమానాలు దాడులు జరుపుతున్నట్లు పెకింగ్ రేడియో ఆరోపణలు చేస్తున్నే ఉన్నది.

ప్రకటన

సికిందరాబాదులో (Secunderabad) మా ఆంధ్ర దైనిక, పవిత్రవార పాంతి మాసపత్రికలను వారి స్వంతి భాగ్యతిపై నిర్వహించుటకు శ్రీ B. నందికేశ్వరరావుగారి స్థానే శ్రీ G. లక్ష్మీపతి గారిని (Nanda News Paper Agency) సుల్తాన్ బజార్ నియమించినట్లైనది.

మేనేజరు. ఆంధ్రపత్రిక.

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, Madras.

ఇండియాలోని అభివృద్ధి ప్రణాళికలకు అమెరికా ఆర్థిక సహాయానికి సంబంధించి ఇండియా, అమెరికాలకు కుదిరిన ఒడంబడికలో ఈ నెల 5—వ తేదీనాడు ఇండియా తరఫున ప్రధాని నెహ్రూ, అమెరికా తరఫున ఛెస్టర్ బౌల్స్ సంతకాలు చేశారు.

హైద్రాబాద్ కమ్యూనిస్టుల మరణదండన

యావజ్జీవ కారాగార శిక్షగా మార్పు

సికిందరాబాదు, జనవరి 9: మెదక్ సెషన్సు జడ్జి వంకటాచారిప్రభృతులైన ఆర్గురు కమ్యూనిస్టులపై విధించియుండిన మరణ శిక్షలను హైదరాబాదు హైకోర్టు డివిజనల్ బెంచివారు నేటి దినం యావజ్జీవ శిక్షలుగా తగ్గించారు.

హత్యలు, దోపిడీలు, మానవాపహరణ ముదలైన అనేక నేరాలు నిందితులపైన మోపబడ్డాయి. ప్రాసిక్యూషన్ వారి కథనం ప్రకారం నిందితులపై మోపబడిన నేరములు.

కొన్నాళ్ళ క్రిందట ప్రచారం పనిమీద ఈనిందితులు ముక్తుంపూరు [illegible] పోలీసు పటేలుగా [illegible] పదవిలోపెట్టమని ఫలితపోయి చ్చారు. అటు పిమ్మట 1949 సెప్టెంబరు 13-వ తేదీనాడు ఈ నిందితులు మరి 25 మందిని వెంటబెటుకొని అపాయకరమైన ఆయుధాలు ధరించి, ఆ పోలీసు పటేల్ ఇంటిలో జొరబడినగటూన్నట్లూ, డబ్బూదస్కం అంతా దోచుకొని, అసలు మనిషిని కూడా అపహరించుకొని పోయారు. ఇదిజరిగిన అయిదు గోజులకు ఆపోలీసు పటేల్ శవం ఒక యేటిదిబ్బలో కనుగొనబడింది. ఎముకలేయ్యి, కుడి పాదమూ సరకబడి ఉండినాయి. పండ్లు కూడ విరిగిపోయి ఉండినాయి.

బరంపురం ఆంధ్ర విజ్ఞాన మండలి

ఆరవ వార్షికోత్సవసభ వివరాలు

[స్వకీయ విలేఖరి]

బరంపురం, జనవరి 7: నిన్న ఆంధ్రవిజ్ఞాన మిత్రమండలి యొక్క ఆరవవార్షికోత్సవం జయప్రదంగా జరిగింది. ఉదయం మ్యునిసిపల్ చైర్మన్ శ్రీ నృసింహ సంపంతుడాగారు పత్రికా ప్రదర్శన ప్రారంభోత్సవం జరిపారు. సాయంకాలం, మద్రాసు హెల్తుసర్వీసెస్ డెప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. వి. రమణమూర్తిగారి అధ్యక్షతక్రింద బహిరంగ సభ జరిగింది. శ్రీ రమణమూర్తిగారికి మండలితరఫున స్వాగతి పత్రము సమర్పింపబడినది. డాక్టర్ రమణమూర్తిగారు యిలాంటి సంస్థల యొక్క ఆవశ్యకతను గూర్చి తెలియచేశారు. పిదప కీ॥ శే॥ డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రపటము ఆవిష్కరిస్తూ, డాక్టర్, సుబ్బరావుగారిని గూర్చి, వారిపరిశోధనల గూర్చి, వారి పట్టుదలను గూర్చి మాట్లాడారు.

తరువాత మండలి పక్షాను డాక్టర్ సుబ్బారావుగారి జీవితచరిత్ర బుర కథ రూపంలో చెప్పారు.

శ్రీ పూరి రఘునాథంగారు మండలికి రు 58/-లు విరాళమిచ్చారు.

సోమయాజుల సోమేశ్వరరావుగారు డాక్టర్ సుబ్బారావుగార్ని గూర్చి ఒక వ్యాసము చదివారు.

ఎ. వి. సుబ్బారావు, రావికంటి రామచంద్రరావుగారు గూడా యీ సందర్భమున ఉపన్యసించారు.

అధ్యక్షుల ముగింపు ఉపన్యాసానంతరం సంభాషణలతో సభ ముగిసినది.

శ్రీ "పమ్మిడి మిల్లు"ను గురించిన బుర కథ చెప్పబడినది. డాక్టర్ సుబ్బారావుగారి చిత్రపటం ప్రదర్శన వారికి వీరి జ్ఞాపకార్థము మండలి యిచ్చినది. అధ్యక్షులు జ్ఞాపకార్థ ప్రదానము కావించారు.

స్వర్ణముఖి - కల్యాణి సంగమం నీటి సరఫరా స్కీము

తిరుపతి, జనవరి 7: స్వర్ణముఖి-కల్యాణి సంగమంనుంచి, తిరుపతి మున్సిపాలిటీకి నీటి సరఫరా చేయడానికి యిదివరకే తయారై ఉన్న స్కీము విషయం పరిశీలించేందుకు మద్రాసు ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ (హైవేస్) యం. యస్. తిరుమల అయ్యంగారు ఇచటికివచ్చి, యివాళ మున్సిపల్ కమిషనర్ వి. శంకరయ్య, మున్సిపల్ సూపర్వైజర్ గంగాధరం పిళ్ళై తెదితగులతో కలసి, సంగమ ప్రాంతానికి వెళ్లి చూచారు. ఈ స్కీమును గురించి, వారందరితోనూ, అక్కడ చీఫ్ ఇంజనీరు సమాలోచనలు జరిపారు. స్కీముకు సంబంధించిన ప్లానులు, అంచనాలు వగైరా అన్నీ [illegible] రెండు నెలల్లో పూర్తి చేయవచ్చని, కాబట్టి, పని ప్రారంభించుటకు అవసరమైన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేయగలందులకు ప్రయత్నించడానికి, చీఫ్ ఇంజనీరు, మున్సిపల్ కమిషనర్‌కు చెప్పినట్లు తెలియ వచ్చినది. ఇందుకు వెంటనే పూనుకొన్నట్లయితే, పట్టణానికి నీటి ఎద్దడి తీవ్రమయ్యే వేసవికాలం రాకముందే, పని పూర్తి చేయవచ్చునని ఇంజనీరు చెప్పారట.

ప్రస్తుతం పట్టణంలో నీటి సరఫరా పరిస్థితిని గురించి, కమిషనర్ శంకరయ్యగారు, మాట్లాడుతూ, యిటీవల పట్టణంలో జరిగిన బహిరంగ సభ తీర్మానం తమకు అందినదని, ఉమ్మడి (పబిక్) బావులను లోతుగా తవ్వి పూడిక తీయించాలని ఆలోచిస్తున్నామని, కాని ఆరు సంవత్సరాలుగా వర్షాలు లేనందున పూడిక తీయిస్తే ప్రయోజనం ఉంటుందనే నమ్మకం తనకు అట్టేలేదని కమిషనర్ గారు చెప్పారు. (స్వ. వి.)

ఆట్లాంటిక్ రక్షణ వ్యవస్థపట్ల టర్కీ వైఖరి వివరణ

అంకారా, జనవరి 7: "అట్లాంటిక్ సంధానితుగా వ్యవస్థలో ఒక కాలుమోపి ప్రాచ్యరక్షణ వ్యవస్థతో మరొక కాలు పెట్టిఉండడానికి టర్కీ ఎంతమాత్రము అంగీకరించ"దని టర్కిష్ విదేశాంగ మంత్రి ఫువాద్ కొప్రూలు నేడు జాతీయ శాసనసభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆయన ఇంకా ఇలాప్రకటించారు. ఉత్తర అట్లాంటిక్, మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలో టర్కీ సహకారంపట్ల సిన పాత్రవిషయమై బ్రిటిష్ అభిప్రాయాలు వివరిస్తూ ఇటీవల లండన్ నుండి ఒక వార్త వచ్చినది. ఆ అభిప్రాయాలు బ్రిటిష్ ప్రభుత్వ ప్రముఖికి అనుగుణంగా ఉన్నట్లు నేను అంగీకరించలేను."

జనరల్ ఐసెన్‌హోవర్ అధిపత్యం క్రింద ఉన్న రక్షణవ్యవస్థలో టర్కీని చేర్చుకోవడానికి విరాకరిస్తూ, మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలో మాత్రమే టర్కీని చేర్చుకోవాలని బ్రిటిష్ కోరుతున్నట్లు ఆ వార్తలో ఉన్నది.

క్రీడా రంగం

ఆలిండియా హార్డుకోర్టు టెన్నిస్

ముద్రాసు, జనవరి 10: ఆలిండియా హార్డుకోర్టు టెన్నిస్ టూర్నమెంటు నందు నిన్న సాయంకాలం జరిగిన ఆటల ఫలితాలిట్లున్నవి. పురుషులు సింగిల్సు ఆర్. కృష్ణన్. ఎ. ఇ. వోజికాను; ఎల్. బెర్గిలిన్, టి. కె. రామనాథన్‌ను; ఓడించారు. బి. ఆర్. కపానిపతికి, నరేన్ కుమార్ పై వాళ్ళిద్దరు లభించింది. స్త్రీలు సింగిల్సు నందు మిస్. ఎస్. ఆర్. కృష్ణమ్మ, మిస్. పద్మా వజేశన్‌ను; మిసెస్ యాంగోవిచ్, మిసెస్ ఎల్. ఉభయకార్‌ను ఓడించారు. డబుల్సు; మిసెస్ హోవే, మిసెస్ హారిస్‌లు విజయనగరం రాజకుమారిణి, మిసెస్ ఉభయకార్‌లను ఓడించారు. మిక్స్‌డ్ డబుల్సునందు మిసెస్ హోవే కామోలు మిసెస్ బి. వి. కె. అయ్యంగార్, బి. ఆర్. కపానిపతులను; సవనూర్ నవాబ్జాదీ, ఖాజీలు మిసెస్ హారిస్, పి. రామిరెడ్డులను ఓడించారు. జూనియర్ సింగిల్సు సెమీఫైనల్సునందు అనిఫ్‌కాద్రి శాంత వరదన్‌ను వోడించారు. డబుల్సు సెమీఫైనల్సునందు అనిఫ్‌కాద్రి, అనంత్‌లు పి. ఆర్. శేషాద్రి, ఆర్. శ్రీనివాసన్ లను; ఆర్. కృష్ణన్‌జట్టు రామమోహనరావు, హుక్సెలేలను వోడించారు.

ఇంటర్ స్కూల్సు క్రికెటు

న్యూఢిల్లీ, జనవరి 8: ఆలిండియా ఇంటర్ స్కూల్సు [illegible] టూర్నమెంటునందు [illegible] స్కూల్సు [illegible] పంజాబు జట్టును [illegible] చింది. ఇప్పటికు యీ సెలెక్షన్ జట్టువకు ఢిల్లీ స్కూల్సు జట్టువకు ఉత్తర ప్రాంత [illegible] ఆట, రూ 10, 11 [illegible]

మద్రాసు నగరంలో ఫిలిం తారల క్రికెటు

మద్రాసు, జనవరి 10: క్షయరోగ నివారణ నిధి సహాయార్థం ఈ నెల 27 వ కార్పొరేషన్ స్టేడియంలో ఫిలిం తారల ప్రదర్శన క్రికెటు ఆట జరుగనున్నది. ఈఆట మద్రాసు క్షయరోగ నివారణసంఘ యాజమాన్యాన జరుగుతున్నది. ఆట నిర్వహణకు గాను యీ కిందివారితో ఒక సంఘం ఏర్పాటు చేయబడింది. సి. హెచ్. సిబగతుల్లా (మద్రాసు మేయరు), శ్రీమతి వసుంధరాదేవి, ఎస్. ఎస్. కృష్ణన్, డా॥ పి. వి. పెరియన్, డా॥ పి. అలసింగారివాయుడు (కోశాధికారి), డా॥ డి. దామోదరదాస్, ప్రసాద్, జి. బి. మూర్తి (నిర్వహణ కార్యదర్శి.)

హైద్రాబాద్ హాకీ

హైద్రాబాద్, జనవరి 9: రాజు షీల్డు హాకీ టూర్నమెంటు నందు దక్కన్ బ్లూస్ జట్టు, రైల్వే రిక్రియేషన్ క్లబ్బు జట్టును నేడు ఒకగోలుచేసి ఓడించి ఫైనలుకు వచ్చారు.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 10,

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-8 ఎక్సుబొమ్మ పేల్చుటాక్సుతోసహా రు 75-14-0 పెట్రాంగారు తులం 107-0-0 మూన బంగారు 105-0-0 పీనువెండి తులం 100-8 (రెడి) 1-2 0-0 [illegible] తులం 1-8 1-15-6.

పేరుశెనగ : (531 పౌ 1-8 ఎక్సుకోసా గిడంగుల మెపీస్ పేల్చుటాక్సుతో సహా)

క్రొత్తనరకు రు. 178.0-0

కదిరి పాతనరకు రు. 180.181

పేరుశెనగనూనె ఎక్సుపెల్లర్ బిలో 3%

(500 పౌ.) రెడి రు. 35 .358

జనవరి .. 362 363

ఫిబ్రవరి .. 368.369

పెంకాయ నూనె (37½ పౌనుల గల డబ్బా)

కొలంబో నరకు రు. 36-4.9

ఆముదం

500 పౌనుల గల బారువ ఒకటికి

తిరువత్తూర్" రు 415 420

"నరసారావుపేట" స్టాక్ లేదు.

పెంద దార

స్పాట్ .. 88.14.7

"హోప్‌పేట" (2 అందదు) రు. 91-0-2

రోహాట్ 97.13.9

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి, జనవరి 10: నేటి మధ్యాహ్నం 2-0గం.కు బొంబాయి వెండి బంగారు మార్కెటు ధరలు: వెండి (100 తు) రు 189-5-0, బంగారం తు 1 కి రు 106-0-0, సావరిన్ 1 కి రు 75-2-0.

గుడివాడ మునిసిపల్ హైస్కూల్‌లో అగ్నిప్రమాదం

గుడివాడ, జనవరి 6: నేటి బుధవారం మధ్యాహ్నం 1 గ టప్పుడు మునిసిపల్ హైస్కూలు ఆవరణలోని ఒక పెద్ద పాకకు నిప్పు అంటుకొన్నది. అగ్నిమాపక దళ వారు వచ్చేటప్పటికే అర్పివేశారు. రు 800/- దాకా నష్టం సంభవించినట్లు అంచనా వేయబడినది.

(స్వ. వి.)

బిల్డింగుల అమ్మకము

విజయవాడ పూరుతినగరు (మాచవరం) 2వ వార్డు 28/289 డోరు నెంబరుగల S R R & C V. కాలేజివద్ద గ్రాండు ట్రంకు ఏలూరు రోడ్డు ప్రక్కన 1650 గజాలు, స్థలము చుట్టు కౌదురయిన సున్నంతో కట్టబడిన ప్రహరీయున్నూ యిందులో యీ సంవత్సరమే నూతనముగా కట్టిన నాలుగు సిమెంటు స్లాబుల డాబాలున్నూ ఎలక్ట్రిసిటీ మంచినీళ్ళ బావులు సహా ఆఫీసులకు సినీమా (సిబ్బ్యూటి గు వ్యాపారులకు ఫామిలీ క్వార్టర్సుకు వగైరాలకు చాల వుపయోగము నివసించుటకు [illegible]

[illegible]

కందుకూరు తాలూకా

పల్లి గ్రామ [illegible] తిమ్మడిగు [illegible] భార్యా [illegible] వారసులను [illegible] శ్యములో [illegible] వలెనే ఆపేక్షతోను నా తిమ్మడు మరణా [illegible] హక్కుతో సంక్రమించిన [illegible] వగైరాలను తన భర్త యేదో [illegible] చేసినట్లు కొన్నిటిని వృషి పచేసినట్లు నేక తాను బాకీలు చేసినట్లు వృషించి చేసినియో వాటి తీర్మానము నిమిత్తము మా పనిధము గా నా లాలూచిగాను లోకులకి అన్యాక్రాంతములు చేయుటకు ప్రయత్నించు చున్నది ఆమె వలన యెవ్వరు అన్యాక్రాంతములు చేయించకోకూడదు అట్టి వేవియు అనంతర వారసులను కొడుకు చేయు పని యిందుమూలముగా తెలియచేయడమయినది.

సీలిశెట్టి రామయ్య,
యామని, తెనాలి తాలూకా.

నేడు మీరు మెక్లీన్‌తో పళ్లు తోముకున్నారా?

"కొన్ని సంవత్సరాలుగా నేను మీ మెక్లీన్స్ టూత్ పేస్టును వాడుతున్నాను అద్భుతమైంది నా దంతశోభను ఎల్లరుమెచ్చి పొగుడుతున్నారు."

మీ మంచందంగం ఆరోగ్యానందపూరితమైన విరువవ్వుతో ఆకర్షించడానికై మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టును వాడండి. మెక్లీన్స్ మీ ఇనుగళ్లను కాపాడి, శ్వాసను పరిమళభరితమొనర్చి, పళ్లను ముత్యాలవలె మెరిసేటట్లుచేస్తుంది — ఇది వీటినన్నిటినీ ఏకకాలంలో సమకూర్చుతుంది.

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు ఒక ప్రత్యేకమైన మాత్రాన్ని అనుసరించి తయారు చేయబడినది. ఇది మిక్కిలి పరిశుభ్రమైనదని హామీ కలదు. అందుకే ప్రపంచమంతటా ప్రజలు రోజుకు రెండుసార్లు — నిత్యం మెక్లీన్స్‌ను ఉపయోగిస్తారు.

నేడు మెక్లీన్స్‌ను కొనండి!

ఇప్పుడు పెద్ద సైజులోనూ, మరిన్నీ అధిక లాభకరమైన బారీసైజులోనూ దొరుకుచున్నది.

వ్యాపార వివరాలకు: జె.ఎల్. మోరిసన్, సన్ అండ్ కోస్ (ఇండియ) లిమిటెడ్. పో. బా. 6527, బొంబాయి 26; పో. బా. 337, కలకత్తా. పో. బా. 1370, మదరాసు.

కేరళా సోప్ ఫాక్టరీస్, కోయిలాండి, మద్రాసు ప్రభుత్వపు వాణిజ్య, పారిశ్రామిక శాఖ.

ASTA'S-125

భారత ప్రభుత్వమువారి ఆదరణక్రింద

INDUSTRIAL MACHINERY EXHIBITION

ఇంటర్నేషనల్ ఇండస్ట్రియల్ మెషినరీ ఎగ్జిబిషన్, ఢిల్లీ

1 మార్చి 1952 ప్రారంభము.

హోం సెక్షన్

ఇండియాలో తయారైన అన్నిప్రాతర్టుల అమ్మకం, ప్రదర్శనం.

మెషినరీ సెక్షన్

భారతదేశంలోగాని, విదేశములోగాని తయారై, కుటీర పరిశ్రమలకు, చిన్న స్కేలుయుక్కయు, మీడియం స్కేలుయుక్కయు పరిశ్రమలకు, వ్యవసాయము, గనులు మొదలైనవాటికి పనికివచ్చు అన్నివిధములైన మెషినరీ, పనిముట్లు, పరికరములు వగైరాల అమ్మకము, ప్రదర్శనము.

దిగుమతి లైసెన్సు, పిస్టమ్సు, రవాణాచార్జీల తగ్గింపు సహాయపడుపాయములు చేయబడును.

పూర్తి వివరములకు, స్టాల్సు బుకింగుకు వ్రాయండి.

ASSOCIATION FOR THE DEVELOPMENT OF SWADESHI INDUSTRIES, CHANDNI CHOWK, DELHI 6.

1938 నుండి 1940 వరకు ఇండియాలో 8 వారిశ్రామిక ప్రదర్శనముల అధ్యక్షులు.